


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 05-02-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 128 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కేపీ ఉల్లి ఎగుమతులను అనుమతిస్తాం

**రాజ్యసభలో వి.విజయసాయి రెడ్డికి వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ హామీ**



న్యూఢిల్లీ: కృష్ణాపురం (కేపీ) రకం ఉల్లిపాయల ఎగుమతులపై విధించిన నిషేధాన్ని ఒకటి, రెండు రోజుల్లో తొలగించి ఎగుమతులకు అనుమతిస్తామని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ హామీ ఇచ్చారు. మంగళవారం రాజ్యసభ జీరో అవర్‌లో వైఎస్సార్సీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఈ అంశంపై మాట్లాడుతూ దేశంలో ఇటీవల ఏర్పడిన ఉల్లిపాయల కొరత కారణంగా ధరలు ఆకాశాన్నంటిన నేపథ్యంలో ఉల్లి ఎగుమతులను నిషేధిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నేను సమర్థిస్తున్నా. కానీ ఒకే విధానం అన్నింటికీ అమలు చేయడం సరికాదని భావిస్తున్నా అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని వైఎస్సార్ కడప, కర్నూలు, ప్రకాశం వంటి జిల్లాల్లో కృష్ణాపురం (కేపీ) రకం అనే ఉల్లిపాయలను రైతులు దాదాపు 5 వేల ఎకరాల విస్తీర్ణంలో పండిస్తున్నారు. కేపీ ఉల్లి వంటలకు, గృహ వినియోగానికి పనికి రాదు. కేవలం విదేశాలకు ఎగుమతి చేయడానికి కేపీ ఉల్లిని సాగు చేస్తారు. హాంగ్‌కాంగ్, మలేసియా, సింగపూరు వంటి దేశాలు కేపీ ఉల్లిని దిగుమతి చేసుకుంటాయని ఆయన చెప్పారు. దురదృష్టవశాత్తు గత ఏడాది సెప్టెంబర్‌లో కేపీ రకం ఉల్లితో సహా ఉల్లిపాయల ఎగుమతులను ప్రభుత్వం నిషేధించడం వలన కేపీ ఉల్లి సాగుచేస్తున్న వేలాది మంది రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. రైతులు కేపీ రకం ఉల్లిని దేశీయ మార్కెట్లో అమ్ముకోలేని పరిస్థితి. కేపీ ఉల్లి ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి పనికి రాదు. అందువలన చేతికొచ్చిన పంట కుళ్ళిపోయే పరిస్థితి ఏర్పడింది. కేపీ ఉల్లి పండించే రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం

తరువాయి 2లో..

# బోడో సంక్షోభానికి స్వస్తి

## బోడో ఒప్పందాలపై సంతకాల పండగ

## ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీః చరిత్రాత్మకమైన బోడో ఒప్పందంపై సంతకాల తాలూకు వేడుకలలో పాలుపంచుకోనున్న ప్రధాన మంత్రి. 2020వ సంవత్సరం ఫిబ్రవరి 7వ తేదీన అసమ్‌లోని కోక్ రాఝార్‌ను ఆయన సందర్శించనున్నారు. బోడో ఒప్పందంపై సంతకాల నేపథ్యంలో 2020వ సంవత్సరం ఫిబ్రవరి 7వ తేదీన జరిగే వేడుకలలో పాలుపంచుకోవడం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అసమ్‌లోని కోక్ రాఝార్‌ను సందర్శించనున్నారు. ఈ కార్యక్రమానికి బిటిఎడి జిల్లాలు మరియు అసమ్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల నుండి 4,00,000 మందికి పైగా హాజరయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంలో అసమ్ రాష్ట్రం యొక్క వివిధత్వాన్ని కళ్ళకు కట్టే రీతిలో రాష్ట్ర ప్రభుత్వం అసమ్‌కు చెందిన విభిన్న సముదాయాలతో ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ సంవత్సరం జనవరిలో సంతకాలు అయిన చారిత్రక బోడో ఒప్పందాన్ని అభినందించడం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సభికులను ఉద్దేశించి ప్రసంగం చేస్తారు.

ఈ ఒప్పందం పై 2020వ సంవత్సరం జనవరి 27వ తేదీన న్యూ ఢిల్లీలో సంతకాలు అయ్యాయి. ప్రధాన మంత్రి ట్విటర్‌లో తన వ్యక్తిగత ఖాతాలో ఒక సందేశాన్ని పొందుపరుస్తూ, అందులో "ఈ రోజు భారతదేశాని కి చాలా ప్రత్యేకమైనటువంటి రోజు" అని, ఈ ఒడంబడిక "బోడో ప్రజలకు శాంతి, సద్భావన మరియు ఐకమత్యంలతో కూడిన ఒక నవోదయాన్ని తీసుకు రావడమే కాకుండా వారికి పరివర్తనాత్మకమైన ఫలితాల ను అందిస్తుంద"ని పేర్కొన్నారు.

ఈ ఒప్పందం ప్రధాన మంత్రి యొక్క "సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్" దార్శనికతకు

తరువాయి 2లో..

## సెలెక్ట్ కమిటీపై టీడీపీ తీరు ఆశ్చర్యకరంగా ఉంది



అమరావతి : సెలెక్ట్ కమిటీ ఏర్పాటుకు నిబంధనలు ఉంటాయని, అసెంబ్లీ సెక్రటరీ మీద మంత్రులు ఒత్తిడి తేవాల్సిన అవసరం లేదని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. నిబంధలన ప్రకారం సెక్రటరీ వ్యవహరిస్తారని తెలిపారు. అధికారపక్షం రూల్ ప్రకారం వెళ్లమంటే.. ప్రతిపక్షం మాత్రం రూల్ అమలు చేయొద్దనడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. సచివాలయంలో మంగళవారం ఆయన మీడియాతో

తరువాయి 2లో..

## బలవంతపు భూసేకరణపై సీఎం స్పందన



అమరావతి: రాజధాని అమరావతి ప్రాంతానికి చెందిన పలువురు రైతులు సీఎం జగన్‌తో భేటీ అయ్యారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి (ఆర్కే) ఆధ్వర్యంలో నిడమర్రు, ఉండవల్లి, పెనుమాక, తాడేపల్లి గ్రామాలకు చెందిన రైతులు సీఎంతో సమావేశమయ్యారు. భేటీ ముగిసిన అనంతరం ఎమ్మెల్యే ఆర్కే మీడియాతో మాట్లాడారు. బలవంతపు భూసేకరణ నుంచి తమ గ్రామాలకు మినహాయింపు కల్పించాలని రైతులు సీఎం జగన్‌ను కోరారని .. దీనిపై సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. 10 రోజుల్లో భూసేకరణ ఆదేశాలు ఉపసంహరించాలని అధికారులను ఆయన ఆదేశించినట్లు ఆర్కే చెప్పారు. మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లో బలవంతంగా భూసేకరణ చేశారని .. 5 వేల ఎకరాల భూసేకరణ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని సీఎం ఆదేశించారని వివరించారు. మంగళగిరి-తాడేపల్లి నీటి పథకాలకు రూ.8కోట్లు కేటాయించాలని జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని ఆర్కే తెలిపారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ భూసేకరణ నోటిఫికేషన్లు అన్నీ తొలగిస్తామని సీఎం హామీ ఇచ్చారన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించే బాధ్యత తనదని జగన్ చెప్పినట్లు తెలిపారు.

### 17 నుంచి మూడో విడత కంటి వెలుగు

వైద్యారోగ్యశాఖపై సీఎం జగన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్పత్రుల్లో నాడు-

తరువాయి 2లో..

## పసికూనల చేతుల్లోనూ పాక్ ఓటమే



వార్త 8వ పేజీలో..

## క్యాన్సర్ రహిత దేశాన్ని నిర్మించుకోవాలి

**పద్మశ్రీ పురస్కార గ్రహీత, హాస్యనటుడు బ్రహ్మానందం**



తూర్పుగోదావరి: క్యాన్సర్ రహిత భారత దేశాన్ని దూపొందించుకోవాల్సిన అవసరం ఉందని పద్మశ్రీ పురస్కార గ్రహీత, హాస్యనటుడు బ్రహ్మానందం తెలిపారు. ఫిబ్రవరి 4 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాన్సర్ గురించి అందరూ అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పొగాకు మన సంస్కృతి కాదని, విదేశీయులకు ఉన్న పొగతాగే అలవాటును మనం నేర్చుకున్నామని తెలిపారు. ఈ మధ్య కాలంలో విదేశీ ప్రభావం ఎక్కువ అవడం వల్ల వారి అలవాట్లు బాగా

తరువాయి 2లో..

## ఉత్తరాంధ్రలో ఏసీబీ వరుస దాడులు..

విశాఖపట్నం : ఉత్తరాంధ్రలో మంగళవారం ఏసీబీ అధికారులు వరుస దాడులు చేపట్టారు. విశాఖపట్నం జిల్లా మాకవరం సొసైటీ బ్యాంకు ఉద్యోగి గోవింద ఇంట్లో అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా నగదు, విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మరో ముగ్గురు బ్యాంకు ఉద్యోగుల ఇళ్లల్లోను అధికారులు సోదాలు జరిపారు.

మరోవైపు విజయనగరం జిల్లాలోను ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ మోహన్‌రావు ఇంట్లో సోదాలు జరిపారు. అంతేకాకుండా పార్వతీపురం, శ్రీకాకుళం ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేశారు.

## కన్వర్జెన్స్ నిధులు మార్చి 10 లోగా ఖర్చు చేయాలి

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**ప్రతివారం ప్రగతి పై సమీక్ష సమావేశాలు**

**తక్షణం పనులన్నీ ప్రారంభించాలి**

**విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**జిల్లా కలెక్టరు వి. వినయ్ చంద్**



విశాఖపట్నం: ఉపాధిహామీ నిధులకు సంబంధించి వివిధ శాఖలతో కన్వర్జెన్స్ పనులు వేగవంతం చేసి మార్చి 10వ తేదీ లోగా నిధులను ఖర్చు చేసేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టరు వి.వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లాలో జరుగుతున్న కన్వర్జెన్స్ పనులు నిధులు ఖర్చు పై ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, గిరిజన సంక్షేమం, గృహ నిర్మాణం, సర్వ శిక్ష అభియాన్‌ల శాఖల ఇంజనీరింగ్ అధికారులతో సిసి రోడ్లు, సీసీ డ్రైన్లు, పాఠశాల ప్రహరీ గోడలు, గ్రామ సచివాలయ కార్యాలయాల నిర్మాణాలపై ఆయన క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తూ లక్ష్యాలను సాధించాలని, నిధులను వేగంగా ఖర్చు చేయాలని ఆదేశించారు. సాంకేతిక ఇబ్బందులపై ఎప్పటికప్పుడు పై అధికారులతో సంప్రదించి సమస్యలను అధిగమించాలి అన్నారు. కాలువలు, రోడ్లు, పాఠశాల ప్రహరీల నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. వచ్చే రెండు నెలల కాలంలో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని పూర్తి చేసిన పనులను, ఖర్చు చేసిన నిధుల వివరాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేస్తూ ఉండాలన్నారు. పనుల గుర్తింపు, ఎంపిక, పనుల నిర్వహణలో సమన్వయ లోపం ఉంటే పనులు నత్తనడకన సాగుతాయన్నారు. కనుక శాఖల వారీ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించుకోవాలి అన్నారు. ప్రతి శాఖలోనూ దీనిపై ఒక నోడల్ అధికారిని నియమించుకోవాలి అన్నారు. మురుగు కాలువల నిర్మాణంలో మండలంలో రోజుకు రూ.6 కోట్లు, గ్రామ సచివాలయ నిర్మాణాల్లో రూ.45 లక్షలు ఖర్చు చేయాలన్నారు. ఇదేవిధంగా సాధించవలసిన లక్ష్యాలను

తరువాయి 2లో..



# పాఠశాలకు పుస్తకాల వితరణ



నర్సీపట్నం : నర్సీపట్నం మండలం గబ్బాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల హిందీ ఉపాధ్యాయుని రాఘవకుమారి, ఎల్ఐసి ఏజెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఎఒఐ) నర్సీపట్నం ప్రెసిడెంట్ శ్రీరామ్మూర్తి, సెక్రటరీలు పైడియ్యనాయుడు, కన్నయ్యనాయుడు, ఎంవి. నాయుడు, రిటైర్డు హెచ్ఎం అప్పలస్వామిలు సంయుక్తంగా రూ.20వేల విలువ గల 10వ తరగతి స్టడి మెటీరియల్‌ను ఉచితంగా అంద జేశారు. వీరికి పాఠశాల ఆ ప్రధానోపాధ్యాయులు ఆనందరావు, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ సుర్ల ముసిలినాయుడులు కృతజ్ఞతలు తెలిపారు.

## సేవ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ నిరాహారదీక్షలో పాల్గొన్న టీడీపీ నాయకులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం, తుని నియోజకవర్గం టిడీపి నాయకులు అమరావతి క ృష్ణాయపాలెంలో సేవ్ అమరావతి సేవ్ ఆంధ్రప్రదేశ్ నిరాహారదీక్షకు మద్దతుగా మంగళవారం వెన్న.శివ, రాజాల చిట్టిబాబు, సరమర్ల మధుబాబు,కొండా.రమణ తదితరులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు రాజధానిలో ఉన్న రైతులు స్వచ్ఛందంగా కొన్నివేల ఎకరాలు ఇచ్చిన వారి త్యాగాన్ని తుంగలో తొక్కి మూడు రాజ ధానుల పేరుతో రాష్ట్ర భవిష్యత్తును నాశన చేయ డం దారుణమని వారు తెలిపారు. ఈ సంద ర్భంగా వారు కృష్ణాయపాలెం రైతుల ధర్నాకు మద్దతు తెలియచేసి మూడు రాజ ధానులు వద్దు అమరావతి ముద్దు అని నినాదాలు చేశారు.

## సంఘాల లావాదేవీలపై ప్రతి సభ్యురాలికి అవగాహన ఉండాలి



గొలుగొండ : స్వయం సహాయక సంఘాల్లో నిర్వహించే ఆర్థిక లావాదేవీలపై ప్రతీ సభ్యురాలికి అవగాహన ఉండాలని వెలుగు ఏపిఎం టి.గోవిందరావు అన్నారు. మండలంలో ఏఎల్‌పురం గ్రామంలో మంగళవారం స్వయం సహాయక సంఘాల మాసోత్సవాలలో భాగంగా ర్యాలీ, మానవహారం, అవగాహన సదస్సులును వెలుగు అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు గత 20 సంవత్సరాల నుండి ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి సాధించడమే కాకుండా అన్ని రంగాలకు ఆదర్శంగా ఉన్నాయన్నారు. ప్రతి సంఘంలో ప్రతి సభ్యురాలికి సంఘంలో జరిగే ఆర్థిక లావాదేవీలు తెలియాలనేదే ఈ మాసోత్సవాలు ముఖ్య ఉద్దేశమన్నారు. దానిలో భాగంగా ప్రతి సభ్యునికి అవగాహన ఏర్పడాలని లక్ష్యంతో మార్చి 31 వరకు మండలం లో 1267 సంఘాలకు సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు మండలంలో ఇప్పటివరకు 765 సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 23 కోట్లు, స్త్రీ నిధి ద్వారా 4 కోట్లు, ఉన్నతి పథకం ద్వారా పది లక్షలు, రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు 50 లక్షల రూపాయలు రుణాలు అందించామన్నారు.

ఈ రుణాలను ఆయా సభ్యులంతా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రాజేష్, వెలుగు సిసి అప్పలనాయుడు, పలువురు డ్వాక్రా సభ్యులు పాల్గొన్నారు.

## అభ్యసనా సామర్థ్యాల పెంపుపై శిక్షణ



కోటవురట్ల : కోటవురట్ల మండలంలో ఉపాధ్యాయులకు అభ్యసనా సామర్థ్యాల పెంపుదల ఐదు రోజుల శిక్షణలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొదటి విడత శిక్షణ కొనసాగుతుంది. ఈ శిక్షణ ఉద్దేశించి మండల విద్యాశాఖాధికారి డివిడి.ప్రసాద్ మాట్లాడుతూ అభ్య సనా సామర్థ్యాలు పెంచుకొని ఉపాధ్యాయులు విద్యార్థులకు నిరంతరం బోధనా మెలకువలు అందిం చాలని చెప్పారు.

అంతేకాకుండా ఉపాధ్యా యులు నిత్య విద్యార్థిగా ఉండాలని, అప్పుడే విద్యార్థిని సరైన జ్ఞానంను అందించ గలరని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటే శ్వరరావు, డిస్ట్రిక్ట్ రిసార్స్ పర్సన్స్‌లు ప్రసాద్, స్వామి, వెంకట రమణ, రామారావు, అప్పలరాజు పాల్గొన్నారు.

# నేడు వెంకటేశ్వరస్వామి కళ్యాణం

కోటవురట్ల : మండల కేంద్రమైన కోటవురట్ల శ్రీసాయి వెంక టేశ్వరస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా బుధవారం శ్రీ పద్మావతి అలివేలు మంగ సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కల్యాణం మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డి.సీతారామరాజు తెలిపారు. వేద పండితులు శాస్త్రోక్తంగా కల్యాణం జరిపిస్తారని ఆయన పేర్కొన్నారు. కళ్యాణం చేయించుకునే దంపతులు ముందుగా ఆలయ కమిటీని సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కల్యాణం మహోత్సవం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సహకార సంఘం ఉద్యోగి ఇళ్లలో ఏసిబి దాడులు



మాకవరపాలెం : మాకవరపాలెం మండల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో పని చేస్తున్న సిబ్బంది పై అకస్మికంగా ఏసిబి దాడులు నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం తెల్లవారుజాము నుంచి తామరంలో ఉన్న కోపరేటివ్ బ్యాంక్‌లో పని చేస్తున్న శీరంరెడ్డి గోవింద పై అక్రమాస్తుల ఆరోపణలో ఏసిబి అధికారులు మూకుమ్మడిగా దాడులు చేపట్టారు. సహకార బ్యాంకుతో పాటు గిడుతూరు గ్రామంతో పాటు నర్సీపట్నంలో ఉన్న తమ బంధువుల ఇళ్లపై దాడులు నిర్వహించారు. కొండల అగ్రహారం గ్రామానికి చెందిన కొంత మంది రైతులు తీసుకున్న రుణాలపై కొంత సొమ్ము స్వాహా చేశారని ఫిర్యాదు మేరకు ఈ దాడులు జరిగినట్లు సమాచారం. కొండలఅగ్రహారం గ్రామానికి చెందిన ఒక రైతు మంగళవారం ఏసిబి అధికారులకు ఫిర్యాదు కూడా చేయడం జరిగింది. దీంతో ఏకకాలంలో ఏసిబి అధికారులు దాడులు చేస్తున్నారు.

## అర్హులందరికి ఏపిఐఐసి ప్యాకేజీ

**ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు**



అచ్యుతాపురం : అర్హులందరికి ఏపిఐఐసి ప్యాకేజీ పంపిణీ చేస్తామని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబురాజు ) అన్నారు . మంగళవారం మత్స్యకార గ్రామమైన పూడిమడకలో ఏపిఐఐసి ప్యాకేజీ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్యాకేజీ చెక్ లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఆర్ డి ఓ సీతారామరావు, తహశీల్దార్ నారాయణరావు, మాజీ సర్పంచ్ చేపల వెంకటరమణ, వాసుపల్లి శ్రీనువాసరావు, చేపల శ్రీరాములు, పోలవరపు పారునాయుడు, చోడిపల్లి అప్పారావు, దేశంశెట్టి శంకరరావు , ద్వారపురెడ్డి బాబ్జి, మేరుగు అప్పలనాయుడు, వివిద శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలి




అచ్యుతాపురం : ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు రొంగలి రాము డిమాండ్ చేశారు . మండల కేంద్రమైన అచ్యుతాపురం నాలుగు రోడ్ల కూడలిలో మంగళవారం సిపిఎం డివిజన్ కమిటీ ఆద్వర్యంలో ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేమని కేంద్ర మంత్రి చెప్పారని నిర సన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కూండ్రపు సోమునాయుడు తదితరులు పాల్గొన్నారు.

### సిపిఈ విద్యాసంస్థకు జాతీయస్థాయిలో సీఏ ర్యాంకులు

విశాఖపట్నం: విశాఖకు చెందిన సిపిఈ విద్యాసంస్థ ఛార్టెట్ అకౌంటెంట్ విద్యార్థులు 75మంది ఐసీఏఐ నిర్వహించిన జాతీయ పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకుని వరుస ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశంలో ప్రిన్సిపల్ ఆదినారాయణ మాట్లాడుతూ అఖిల భారత స్థాయి చార్టెర్డ్ అకౌంటెంట్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం కేవలం 30 శాతం వుండగా సిపిఈ విద్యాసంస్థల ఉత్తీర్ణత శాతం 51శాతం ఉండడం గర్వకారణమన్నారు. ఇంతటి మంచి ఫలితాలు రావడం ఆనందకరమని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమా వేశంలో సంస్థ డైరెక్టర్లు రామచంద్రం, జగదీష్‌కుమార్, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## కన్వర్జెన్స్ నిధులు మార్చి 10 లోగా ఖర్చు చేయాలి

బేరీజు వేసుకొని వివిధ పనులలో నియోజకవర్గం, మండలాల వారీగా ఎంత ఖర్చు చేసుకోవాలో అంచనా వేసుకోవాలి అన్నారు. అంతే కాకుండా ప్రాధాన్యత క్రమాన్ని కూడా పాటించాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి నియమించిన సచివాలయ ఉద్యోగులు ఆయా శాఖల వారు సమర్థవంతంగా పని చేయించుకోవాలి అన్నారు. వివిధ పనులకు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని,ఆ స్థాయిలోనే పనులను కూడా చేయాలని ఆదేశించారు. గ్రామ సచివాలయ భవనాలను ఏప్రిల్ 30వ తేదీ నాటికి పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పనులకు అవసరమైన ఇసుకను స్థానిక గెడ్డలు, నదుల నుండి పంచాయతీ సెక్రెటరీకి డి. డి. చెల్లించి తీసుకోవచ్చు అన్నారు. జిల్లాలోని 8 ఇసుక డిపోలలో పుష్కలంగా ఇసుక లభిస్తున్నదని, నెల రోజులకు కావలసిన ఇండెంట్ పంపినట్లయితే వెంటనే మంజూరు చేస్తామన్నారు. విధి నిర్వహణలో చురుకుగా వ్యవహరించి మంచి ఫలితాలను సాధించిన అరకు, పాడేరు, చోడవరం ఇంజనీర్లను కలెక్టర్ అభినందించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ జాయింట్ కమిషనర్ ఎన్. పోలప్ప మాట్లాడుతూ ఇంజనీరింగ్ శాఖలలో సమీక్ష సమావేశానికి ఎన్ఆర్ఈజీఎస్ అధికారులను ఆహ్వానించాలన్నారు. గ్రామ సచివాలయం భవనాల నిర్మాణంలో విశాఖపట్నం రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్నదని, 732 భవనాలకు గాను 728 మంజూరు కాగా 689 ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. మెటీరియల్ కాంపోనెంట్ లో మూడవ స్థానంలో ఉన్నదని చెప్పారు. సిసి రోడ్లు నిర్మాణం, పాఠశాల ప్రహరీలు నిర్మాణంలో ముందు వరుసలో ఉండగా సీసీ డ్రైన్ ల నిర్మాణంలో జిల్లా వెనుకబడినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ పర్యవేక్షక ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ పర్యవేక్షక ఇంజినీర్ రవికుమార్, డ్వామా పథక సంచాలకులు సందీప్, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లికార్జున రెడ్డి, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బోడో సంక్షోభానికి స్వస్తి

అనుగుణంగాను, అయిదు దశాబ్దాలుగా కొనసాగుతూ వచ్చిన బోడో సంక్షోభానికి స్వస్తి పలుకుతూ ఈశాన్య ప్రాంత సర్వతోముఖాభివ ృద్ధి దిశగా ఒక వచనబద్ధతగా కూడాను నిలుస్తున్నది.

"బోడో ఒప్పందం అనేక కారణాల వల్ల ప్రత్యేకమైనటువంటిది. ఇదివరకు సాయుధ ప్రతిఘటన సమూహాల తో సంబంధం పెట్టుకొన్న వారు ప్రస్తుతం ప్రధాన స్రవంతి లోకి అడుగిడి, మన దేశ పురోగతి కి వారి వంతు తోడ్పాటు ను అందించనున్నారు" అని ప్రధాన మంత్రి తన ట్విటర్ సందేశం లో వివరించారు.

దీనికి అనుగుణంగానే, ఈ ఒప్పందంపై సంతకాలు జరిగిన రెండు రోజుల లోపే ఎన్‌డిఎఫ్‌బి లోని వివిధ వర్గాలకు చెందిన 1615 మందికి పైగా వారి యొక్క ఆయుధాలను అప్పగించి, ప్రధాన స్రవంతిలో చేరిపోయారు.

"బోడో సమూహాలతో జరిగిన సంధి బోడో ప్రజల విశిష్ట సంస్క ృతిని పరిరక్షించగలదు. దానికి బహుళ జనాదరణను సంతరించగలదు. వారు అభివ ృద్ధి ప్రధానమైనటువంటి పలు కార్యక్రమాల లాభాలను అందుకోగలుగుతారు. బోడో ప్రజలు వారి ఆకాంక్షలను సాకారం చేసుకోగలిగేటట్టుగా వారికి చేతనైన ప్రతిదీ చేయడానికి మేము కంకణం కట్టుకొన్నాము" అని ప్రధాన మంత్రి తన ట్విటర్ సందేశంలో వివరించారు.

ఈ ప్రాంతం అభివ ృద్ధి కి గాను 1,500 కోట్ల రూపాయల విలువైన ఒక ప్రత్యేక ప్యాకేజీ ని కేటాయించడమైంది. బ్రూ-రియాంగ్ శరణార్థులు 35,000 మంది కి పైగా రక్ష ను మరియు ఉపశమనాన్ని అందించడం కోసం భారత ప్రభుత్వం ఇటీవల త్రిపుర, మిజోరం ప్రభుత్వాల తో బ్రూ-రియాంగ్ ఒప్పందం పై సంతకాలు చేసింది. మరి అదే విధంగా త్రిపుర లో ఎన్ఎల్ఎఫ్ టి కి చెందిన 85 మందికి పైగా లొంగిపోవడమనేది ఈశాన్య ప్రాంతాలలో శాంతి మరియు సమగ్ర అభివృద్ధికి కట్టుబడినటువంటి ప్రధాన మంత్రి యొక్క దార్శనికత కు నిదర్శనం గా నిలుస్తున్నది.

హింసా మార్గం లో నడుస్తున్న వారందరు ఆయుధాల ను విడచిపెట్టి ప్రధాన స్రవంతి లోకి తిరిగి రావాలి అంటూ ప్రధాన మంత్రి గణతంత్ర దినం నాడు "మన్ కీ బాత్" (మనసు లో మాట) కార్యక్రమం ద్వారా దేశ ప్రజలతో మాట్లాడుతూ, పిలుపునిచ్చారు.

"పవిత్రమైన గణతంత్ర దినం సందర్భంలో దేశం లో ఏ ప్రాంతంలో నివసిస్తున్న ఏ ఒక్కరికి అయినా నేను ఒక విజ్ఞప్తి ని చేస్తాను. అది ఏమిటి అంటే ఎవరైతే ఇప్పటికీ హింస ద్వారాను, ఆయుధాల ద్వారాను సమస్యలకు పరిష్కారాల కై అన్వేషిస్తున్నారో అటువంటి వారు ప్రధాన స్రవంతిలోకి తిరిగి రావాలి అనేదే. వారు వారి యొక్క స్వీయ సామర్థ్యాల పట్ల మరియు సమస్యలను శాంతియుతంగా పరిష్కరించగిగిన ఈ దేశం యొక్క శక్తియుక్తుల పట్ల విశ్వాసాన్ని కలిగి ఉండాలి" అని ఆయన అన్నారు.

## కేపీ ఉల్లి ఎగుమతులను అనుమతిస్తాం

ఉంది. రోజ్ ఆనియన్ పేరుతో ఇదే రకం ఉల్లిని కర్నాటక రైతులు సాగుచేస్తున్నారు. ఆ ఉల్లిని ఎగుమతి చేయడానికి ప్రభుత్వం అనుమతించి కేపీ ఉల్లి ఎగుమతులకు మాత్రం అనుమతించకపోవడం న్యాయం కాదని వాదిస్తూ కేపీ ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని తక్షణమే తొలగించాలని వాణిజ్య శాఖ మంత్రి గోయల్‌ను అభ్యర్థించారు. ఎగుమతులకు అనుమతించకపోతే రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఇది చాలా ప్రధానమైన సమస్య అని అంగీకరించారు. ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లోనే నిషేధాన్ని ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటుందని సభా ముఖంగా హామీ ఇచ్చారు.

## సెలెక్ట్ కమిటీపై టీడీపీ తీరు ఆశ్చర్యకరంగా ఉంది

మాట్లాడారు. చైర్మన్‌కి ఉన్నట్టే ప్రభుత్వానికి కూడా విచక్షణాధికారం ఉంటుందని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. యనమల రామకృష్ణుడు తను మాత్రమే తెలివైనవాడిని అనుకుంటారు. అది మన ఖర్మ..! అని బొత్స ఎద్దేవా చేశారు.

***ఆ విషయం కేంద్ర ఎప్పుడో చెప్పింది..***

రాజధాని వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోనే ఉంటుందని కేంద్రం ఎప్పుడో చెప్పిందని బొత్స గుర్తు చేశారు. చంద్రబాబు నిర్వాకాల వల్ల రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని అన్నారు. వెనుకబడిన జిల్లాలకు బుందేల్‌ఖండ్ ప్యాకేజీ ఇవ్వాలని చట్టంలో ఉందని, కానీ చంద్రబాబు ఒక్కో జిల్లాకు రూ.350 కోట్లు సరిపోతాయని ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ఆ నిధులను కూడా దారి మళ్లించారని వెల్లడించారు. విజయనగరం జిల్లాకు ఇచ్చిన నిధులు అశోక్ గజపతిరాజు కోట సుందరీకరణ కోసం వాడారని తెలిపారు. ప్రత్యేక హోదాకు చంద్రబాబు ద్రోహం చేసాడని, ఆయన చేసిన తప్పును కేంద్రానికి వివరించి ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతున్నామని బొత్స పేర్కొన్నారు. 2 లక్షల 50 వేల కోట్లు అప్పులు తెచ్చిన చంద్రబాబు ఈఎంఐలు కట్టకుండా ఎగ్గొట్టాడని ఆయన విమర్శించారు.

## బలవంతపు భూసేకరణపై సీఎం స్పందన

నేడు, సూపర్ స్పెషాలిటీ కోర్సుల ఏర్పాటుపై దృష్టిపెట్టాలన్నారు. ఫిబ్రవరి 17 నుంచి మూడో విడత కంటి వెలుగు అమలు కానుందని తెలిపారు.

## క్యాన్సర్ రహిత దేశాన్ని నిర్మించుకోవాలి

నేర్చుకున్నామన్నారు. మంచి ఆరోగ్యం ఒక వరమని.. అలాంటి వరాన్ని అందరూ పొందాలని వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో గుండె, క్యాన్సర్ రోగాలు ఎక్కువగా వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీలో ఎన్నో మార్పులు తీసుకు వచ్చారని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాల్లో కూడా ఉచిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.

# ఉద్ధానం కిడ్నీ బాధితులకు పింఛను ఇవ్వలేం

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా ఉద్ధానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధి బారినపడి డయాలసిస్ పొందుతున్న నిరుపేదలకు ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం కింద కేంద్ర ప్రభుత్వం పెన్షన్ ఇచ్చే అవకాశం లేదని ఆరోగ్య శాఖ మంత్రి హర్షవర్ధన్ మంగళవారం రాజ్యసభలో ప్రకటించారు. అలాంటి పేషెంట్లకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే నెలసరి 10 వేల రూపాయలు చొప్పున పెన్షన్ చెల్లిస్తున్నట్లుగా తమకు సమాచారం ఉందని అన్నారు.

వైస్సార్సీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ విషయం వెల్లడించారు. ప్రధానమంత్రి జాతీయ డయాలసిస్ కార్యక్రమం కింద నిరుపేదలైన దీర్ఘకాల కిడ్నీ రోగులకు ప్రతి జిల్లా ఆస్పత్రితో ఉచితంగా డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ కార్యక్రమాన్ని 13 జిల్లాల్లో 35 కేంద్రాల ద్వారా అమలు చేస్తున్నట్లు చెప్పారు. మంత్రి జవాబుపై స్పందించిన వి.విజయసాయి రెడ్డి అనుబంధ ప్రశ్న అడుగుతూ ఉద్ధానం ప్రాంతంలో కిడ్నీ వ్యాధి ఎంత తీవ్రంగా ప్రబలుతోందో అర్థం చేసుకోవాలని మంత్రిని కోరుతూ ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక కిడ్నీ సమస్యలతో సతమతమవుతున్న ప్రాంతాలలో ఉద్ధానం కూడా ఒకటని ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించినట్లు ఆయన చెప్పారు. ఉద్ధానంలో కిడ్నీ వ్యాధి తీవ్రతను గుర్తించే మా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్కడ పరిశోధనా కేంద్రంతోపాటు 200 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిచాలని నిర్ణయించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో ఆరోగ్య మంత్రికి తెలుసు. కాబట్టి ఉద్ధానం ప్రాంతానికి ఒక ప్రత్యేక ప్యాకేజీతోపాటు పలాసలో రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ బాధ్యతలను కూడా చేపట్టే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# లెఫ్టినెంట్ గవర్నర్ పర్యటనలో నిరసన వ్యక్తం చేస్తా : మంత్రి మల్లాడి

యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన యానం నియోజకవర్గ అభివృద్ధికి అడ్డు పడుతున్న పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడి ఈ నెల 6న యానాంలో పర్యటించనున్న నేపథ్యంలో నలుపురంగు జెండాలతో శాంతియుతంగా మహాత్మ గాంధీ మార్గంలో నిరసన వ్యక్తం చేస్తానని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. ఈ మేరకు తన స్వగృహంలో స్థానిక నాయకులు,మహిళలు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు పుదుచ్చేరి తో పాటు యానం అభివ ృద్ధికి ఆటంకం కలిగిస్తున్న కిరణ్ బేడి పర్యటనలో జెండా స్తంభం వద్ద తాను నలుపురంగు దుస్తులతో నిరసన వ్యక్తం చేస్తానని పిలుపునిచ్చారు నదీ పరివాహక ప్రాంతంగా సుమారు 1800 నివాస కుటుంబాలకు ఇల్లకు కూలగొట్టే విధంగా నోటీసులు జారీ చేయడం, మత్స్యకారులకు చమురు సంస్థ అందించిన పరిహారం విడుదల చేయకపోవడం, అభివృద్ధి, సంక్షేమా లకు అడ్డుతగలడం, పేదలకు అందించే బియ్యాన్ని నిలుపువేయటం తదితర అంశాలపై నిరసన తెలియజేయడానికి సిద్ధంగా ఉన్నానని పిలుపునిచ్చారు.



# శారీరక వ్యాయామం ఆహారపు అలవాట్లతో కేన్సర్ దూరం

## గీతంలో వైద్య నిపుణుడు డా.మురళీకృష్ణ




సాగర్‌నగర్ : శారీరక వ్యాయామం, పోషక విలువలుతో కూడిన ఆహారపు అలవాట్లతో కేన్సర్ మహమ్మారిని దరి చేరకుండా చూడవచ్చునని మహత్మగాంధీ కేన్సర్ ఆసుపత్రి మేనేజింగ్ డైరక్టర్, ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ మురళీకృష్ణ పేర్కొన్నారు.

ప్రపంచ కేన్సర్ దినం సందర్భంగా మంగళవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టి ట్యూట్ ఆఫ్ సైన్స్ బయోకెమిస్ట్రీ విభాగం ఆద్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హజరయ్యారు. పురుషలలో నోటి మరియు ఊపిరితిత్తుల కేన్సర్ అధికంగా ఉండగా మహిళలలో రొమ్ము మరియు గర్భాశయ కేన్సర్ కేసులు ఎక్కువుగా ఉన్నాయని ఆయన తెలిపారు. ప్రపంచంలో ఊపిరితిత్తుల కేన్సర్ కేసులు అధికంగా భారతదేశంలోనే నమోదవుతున్నాయని ఆయన పేర్కోన్నారు. దేశంలో ఏటా 12 లక్షల కేన్సర్ కేసులు కొత్తగా వెలుగు చూస్తుండగా 8 లక్షల మంది కేన్సర్‌తో చనిపోతున్నారని ఆయన తెలిపారు. కేన్సర్ రావడానికి జన్యుపరమైన కారణాల కంటే దేశంలో ప్రజల ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో వచ్చిన మార్పులు, పర్యావరణం, కేన్సర్ కారక పరిశ్రమలలో పనిచేయుడం వంటివి అధికంగా ప్రభావం చూపుతున్నాయన్నారు. ఆహారపు అలవాట్లతో పాటు క్రమ పద్ధతిలో వ్యాయామం చేయుడం ద్వారా 35 శాతం కేన్సర్ మరణాలు నివారించవచ్చు అన్నారు. కేన్సర్ ప్రాధమిక దశలోనే గుర్తించడం వల్ల ప్రాణాలకు ముప్పు లేకుండా చూడవచ్చునన్నారు. మహిళలలో గర్భాశయ కేన్సర్ నివారణకు వారు 9 ఏళ్ళ బాలికా దశలో ఉండగానే హెచ్.పి.వి.టీకాలను వేయడం ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతోందన్నారు. శరీరంలోని ప్రతి బాగానికి కేన్సర్ వచ్చే అవకాశం ఉందని వీటి నివారణకు ఇమ్యూనోథెరపీ, బయలాజకల్ థెరపీ వంటివి అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. తమ మహత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రిలో జరుగుతున్న రోబోటిక్ సర్జరీలను ఆయన వివరించారు.

గీతం బయెకెమిస్ట్రీ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ మళ్ళ రామారావు మాట్లాడుతూ నేషనల్ సర్వేవర్స్ డే ఫౌండేషన్ సంస్థ అంచనాల ప్రకారం 2026వ సంవత్సారానికి దేశంలో 20 మిలియన్ల జనభా కేన్సర్‌తో పోరాడుతూ ఉంటారని తెలిపారు. కేన్సర్‌పై ప్రజలలో అవగాహన పెరగవలసి ఉందని ఈ కారణంగా పాఠశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.వి.రాజ్‌గోపాల్, బయోకెమిస్ట్రీ విభాగం అధిపతి డాక్టర్ సి.హెచ్.సురేఖ, డాక్టర్ కె.విజయ రేచల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ విజయసాయి రెడ్డిని కలుసుకున్న కొండా రాజీవ్ గాంధీ



న్యూఢిల్లీ : రాజ్యసభ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి విజయసాయి రెడ్డి ని ఢిల్లీలోని ఆయన నివాసంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు గ్రేటర్ విశాఖపట్నం యువజన అధ్యక్షులు కొండా రాజీవ్ గాంధీ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇటీవల కాలంలో యువజన విభాగం ఆధ్వర్యంలో జరిగిన అన్ని కార్యక్రమాలను ఎంపీ విజయ సాయి రెడ్డి కి వివరించారు. ఉత్తరాంధ్ర ప్రజలందరూ కూడా పరిపాలన రాజధానిగా విశాఖపట్నం ఉండాలని కోరుకుంటున్నారని, భవిష్యత్తు బంగారుమయం అవుతుందని ఆకాంక్షిస్తున్నాను అని ఈ సందర్భంగా కొండా రాజీవ్ గాంధీ ఎంపీ విజయసాయి రెడ్డి కి తెలియజేశారు.

# జివిఎంసి పరిధిలోగల పార్కుల అభివృద్ధి ద్వారా ప్రజలకు ఆరోగ్యం,ఆనందం

## - జివియంసి కమిషనర్ డా.జి.సృజన



విశాఖపట్నం :- జివియంసి పరిధిలోగల పార్కులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు ఆరోగ్యం, ఆనందం కలుగుతుందని కమిషనర్ డా.జి.సృజన పేర్కోన్నారు. పార్కులు ఏర్పాటు నిమిత్తం జోన్-4 మరియు జోన్-6 పరిధిలో వార్డు నెం.42 లో గల మర్రిపాలెం వుడా కాలనీ నందు, వార్డు నెం.70 మరియు వార్డు 71 పరిధిలోగల ఎల్.ఎన్.నగర్, ఆదిత్యనగర్ లలో గల స్థలములను అసిస్టెంట్ డైరక్టరు హార్టికల్చర్ దామోదర్, పర్యవేక్షక ఇంజనీరు రాజారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మెహర్‌బాబాలతో కలసి పరిశీలించారు. ఈ స్థలాలను పార్కులుగా ఏర్పాటు చేయుటకు గాను ప్రతిపాదనలు పంపమని సూచించారు. ఇంకనూ పట్టణ ప్రణాళిక విభాగం ప్రతిపాదిత భూవినియోగం మార్పు వంటి ఫైళ్ళను డిసిపి రాంబాబు, అసిస్టెంటు సిటీప్లానర్ జోన్-6 తో కలసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జివిఎంసి అందిస్తున్న సేవలను గూర్చి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.

# పౌర సవరణ చట్టం కోసం అవగాహన కార్యక్రమం

భీమునిపట్నం: స్థానిక గవర్నమెంట్ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో పౌర సవరణ చట్టం కోసం అవగాహన కార్యక్రమం సోమవారం భీమునిపట్నం బీజేపీ అర్బన్ అధ్యక్షుడు డాక్టర్ సత్తరవు వాయునందనరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర బిజెపి యూత్ కార్యవర్గ సభ్యుడు ధోని నాగరాజు మాట్లాడుతూ చట్టం పై అపోహలు వాస్తవాలను వివరిస్తూ పౌరసత్వ సవరణ చట్టం కొత్తగా పౌరసత్వం ఇచ్చేదే కానీ భారత దేశంలోపుట్టి పెరిగిన ఎటువంటి వారి పౌరసత్వాన్ని తొల గించేది కాదని , కేవలం మత ప్రాతిపదిక కారణంగా ఆ మూడు దేశాలు వారి పైన జరిపిన అక ృత్యాలకు మన దేశానికి వలస వచ్చిన అభాగ్యులకు పౌరసత్వాన్ని ఇచ్చేదే ఈ చట్టమని, ఇతర మైనార్టీ మతానికి సంబంధించి ఏ పౌరులు అయితే మత వివక్షకు గురై కట్టుబట్టలతో మనదేశంలోకి వచ్చి శరణు కోరారో వారికే పౌరసత్వాన్ని ఇస్తారని అన్నారు. ఈ చట్టం రాజ్యాంగానికి విరుద్ధం కాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం అర్బన్ బీజేపీ నాయకులు ఎన్. జనార్ధన్ రావు, పి భరత్ కుమార్, నగర మహిళా అధ్యక్షురాలు వి.లలిత , కాలేజ్ ప్రిన్సిపాల్ పి వి శ్రీనివాసరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# సి.ఎల్.ఈ.పీ.పై ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం

భీమునిపట్నం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాంప్రమగన్సివ్ లెర్నింగ్ ఎన్ హేన్స్ మెంట్ ప్రోగ్రామ్ లో భాగంగా ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక గవర్నమెంట్ హైస్కూల్ లో ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలలో గల 50మంది ఉపాధ్యాయులకు 5రోజుల శిక్షణా కార్యక్రమంను మండల విద్యాశాఖాధికారి కె.ఎ బాలామణి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ లో ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు మంచి భవిష్యత్ ఇవ్వాలని కోరారు. డైట్ లెక్చరర్ జి.ఎస్.ఎస్.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రోగ్రాం ను అన్ని పాఠశాలల్లో ను ఖచ్చితంగా చేసి మంచి ఫలితాలను తీసుకుని రావాలని కోరారు.ఈ కార్యక్రమంలోఎస్ ఆర్ జి సమతా, డిఆర్ జిలు జి.పరదేశి, ఆర్. అప్పారావు, వి.సంతోష్ , సత్యం, ఎం.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్ధిక పరిపుష్టికి కేంద్ర బడ్జెట్ చేయూత

## పి.ఆర్.ఎస్.ఐ. సభలో ప్రొఫెసర్ శ్రీరామ మూర్తి




విశాఖపట్నం: ప్రపంచ ఆర్ధిక రంగం మందగమనంలో ఉన్న తరుణంలో గ్రామీణ ఆర్ధిక పరిపుష్టికి కేంద్ర బడ్జెట్ ప్రాధాన్యతనిస్తూ పథకాలు, కేటాయింపులు చేయడం సముచితంగా ఉందని ప్రముఖ ఆర్ధికరంగ నిపుణులు, ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆర్ధిక శాస్త్ర విభాగం విశ్రాంత ప్రొఫెసర్ కె.శ్రీరామ మూర్తి అభిప్రాయపడ్డారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖ శాఖ సోమవారం హోటల్ దసపల్లాలో ఏర్పాటు చేసిన 'కేంద్ర బడ్జెట్ విశ్లేషణ' కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. దేశ స్థూల జాతీయోత్పత్తిని పెంచడం, పెట్టుబడులను ఆకర్షించడం, సంక్షేమ పధకాల ద్వారా సమాజంలో ఆర్ధిక సమతుల్యతను సాధించడంపై కేంద్ర బడ్జెట్ దృష్టి సారించిందన్నారు. అయితే రోడ్లు, ఉపరితల రవాణా మార్గాలతోపాటు జలరవాణాకు ప్రాధాన్యత ఇచ్చి ఉంటే ఉద్యోగాల కల్పన, అదనపు ఆదాయం లభించి ఉండేదన్నారు. అలాగే ఆహార భద్రత విషయంలో బడ్జెట్‌లో దృష్టిపెట్టి ఉంటే బాగుండేదన్నారు. కేంద్ర పధకాలను, నిధులను వినియోగించుకునే దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు సరైన కసరత్తు చేయవలసి ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమానికి పి.ఆర్.ఎస్.ఐ. విశాఖ ఛాప్టర్ అధ్యక్షులు పి.ఎల్.కె.మూర్తి, దక్షిణ భారత విభాగం ఉపాధ్యక్షులు యు.ఎస్.శర్మ, కార్యదర్శి బి.ఆర్.విక్రమ్ కుమార్, ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 2వార్డులో 127,129 సచివాలయాలు సందర్శించిన కె.కె.రాజు



దొండపర్తి : విశాఖ ఉత్తర నియోజకవర్గం 12వార్డు లలితా నగర్ సచివాలయం నంబర్127 మరియు చాకలి పేట సచివాలయం నంబర్ 129 లలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేయాలని సచివాలయ మరియు వాలంటరీ సిబ్బందికి సూచించారు.

ఈ కార్యక్రమంలో జోన్-2 మస్తాన్ బీబీ,భానాల శ్రీను,పోతు సత్యనారాయణ, కొణతాల రేవాతిరావు, జి.ఉగాది, జి.రవిబాబు, అమ్మాజీ,కిరణ్,తదితరులు పాల్గొన్నారు

# కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆలయం కమిటీ ఎన్నిక



భీమునిపట్నం: స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో నూతన కార్యవర్గం ఎన్నిక ఆలయ ప్రాంగణంలో జరిగింది. అధ్యక్షుడిగా బొండా నరసింహ మూర్తి, కార్యదర్శిగా ఉసిరికల సతీష్, కోశాధికారిగా కట్టమూరి రమణ రావు ఎన్నికయ్యారు. వాసవి ప్రార్ధనా మందిర సంఘం అధ్యక్షుడిగా గుగ్గిళ్ల క ృష్ణ శాస్త్రి, కార్యదర్శిగా వెంకట జగన్నాథ గుప్తా, కోశాధికారిగా కట్టమూరి వెంకన్న, ఆర్యవైశ్య యువజన సంఘం గౌరవ అధ్యక్షుడిగా పోలిశెట్టి వెంకటరమణ అధ్యక్షుడిగా సబ్బిశెట్టి శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు.

# 8,9 వ తేదీలలో హిందీ పరీక్షలు

భీముని పట్నం : దక్షిణ బారత హిందీ ప్రచార సభ చెన్నై వారు నిర్వహించనున్న హిందీ పరీక్షలు ఈనెల 8,9 వ తేదీలలో నిర్వహించనున్నట్లు స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీమండలి అధ్యక్షుడు కె.ఎస్.ఆర్ క ృష్ణారావు తెలిపారు. స్థానిక పండిట్ నెహ్రూ ఉన్నత పాఠశాల లో ఉదయం 10 గంటల నుండి 1గంట వరకూ, అలాగే మధ్యాహ్నం 2 నుంచి 5వరకూ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పరీక్షలకు హాజరు కానున్న విద్యార్థిని, విద్యార్దులు స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీమండలి ప్రాంగణంలో ఈ నెల 6, 7 తేదీలలో హల్ టికెట్స్ తీసుకోవాలని ఆయన కోరారు . మరిన్ని వివరాలకు 8985647419నంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఆమోదించిన లేఔట్ల వివరాలన్నీ జిఐఎస్ ఆధారితం కావాలి

## మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు



సిరిపురం: విఎంఆర్డిఏ కు చెందిన, విఎంఆర్డిఏ ఆమోదించిన లేఔట్ల వివరాలన్నీ జిఐఎస్ ఆధారితం కావాలని మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు సూచించారు. మంగళవారం జిఐఎస్ అప్లికేషన్స్ కు చెందిన ఈ-శ్రీ ఇండియా సంస్థ , లీ అసోసియేట్స ప్రతినిధులతో జిఐఎస్ అప్లికేషన్స్ పై చర్చించారు. మాస్టర్ ప్లాన్ జిఐఎస్ ఆధారితంగా ఉండాలని, శాటిలైట్ మాప్స ద్వారా సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోనికి తేవాలని అన్నారు. వేకెంట్ లాండ్ మానిటరింగ్ సిస్టమ్, లే ఔట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ లను జిఐఎస్ బేస్డ్ గా తయారుచేయాలని అన్నారు. ఈ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, ఎవరైనా, ఎక్కడి నుండైన వీటికి సంబంధించిన సమాచారాన్ని పూర్తిగా తెలుసుకునేలా డిజైన్ చేయాలన్నారు. మాస్టర్ ప్లాన్ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా ప్రచురణ జరగాలని అన్నారు. ఈ సమావేశం లో చీఫ్ అర్బన్ ప్లానర్ సురేష్, డిప్యూటీ డైరెక్టర్ దొర, ఏ.పి.ఓ ఝాన్సి, లీ అసోసియేట్ సభ్యులు రమేష్ , ఈ- శ్రీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాబు స్వార్ధం కోసం వాడుకుంటున్నారు

గుంటూరు: రాష్టం బీహార్ కంటే వరస్ట్‌గా ఉందనడం మంచి పద్దతి కాదని, దీనిపై రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలని పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన జిల్లాలో రూ.కోటితో టెన్నిస్ కోర్టు ప్రారంభించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. టెన్నిస్ కోర్టు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. క్రీడల్లో పతకాలు సాధించిన వారికి నగదు బహుమతులు ఇచ్చి ప్రభుత్వం ప్రోత్సహాన్నందిస్తున్నారు. నగరంలోని బీఆర్ స్టేడియం గత పాలకుల నిర్లక్ష్యానికి గురైందని, దాని మరమ్మత్తుల కోసం తక్షణ సాయం కింద యాబై లక్షలు విడుదల చేస్తామని పేర్కొన్నారు. త్వరలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేత స్పోర్ట్స కాంప్లెక్స్ ఏర్పాటుకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గుంటూరు నగరాన్ని క్రీడల హబ్‌గా తయారు చేస్తామన్నారు.

సింగపూర్‌పై ఉన్న ప్రేమ శ్రీకాకుళంపై లేదు..

కృష్ణ, గుంటూరు అభివృద్ధి చెందిన ప్రాంతాలని, విజయనగరం, శ్రీకాకుళం చాలా వెనుకబడిన ప్రాంతాలని అవంతి శ్రీనివాస్ పేర్కొన్నారు. విశాఖలో అతి తక్కువ ఖర్చుతో రాజధాని కట్టొచ్చని అభిప్రాయపడ్డారు. ఇక టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలపై మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గిరిజన ప్రాంత అభివృద్దే జగనన్న ధ్యేయం



కొయ్యూరు : అరుకు పార్లమెంట్ సభ్యురాలు గొడ్డేటి మాధవి, భర్త శివ ప్రసాద్ తో కలిసి కొయ్యూరు మండలం పర్యటించారు. ముందుగా వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు ఆమెకు గణ స్వాగతం పలికారు . మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన సభలో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ కన్నంపేట నుండి, డీ కొత్తూరు కు ఎస్టీ ఏ నిధుల నుండి 90 లక్షల రూపాయలతో బీటీ రోడ్డును ప్రారంభించారు, అలాగే రేవెళ్ల నుండి మంప బిటి రోడ్డుకు 1.30 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణం చేశామని, బలరాం నుండి మల్లవరం బీటీ రోడ్డు 90 లక్షలు రూపాయలతో పూర్తి చేశామన్నారు. కొత్త పాలెం గ్రామంలో అంగన్వాడీ బిల్డింగ్‌కు పది లక్షల రూపాయల నిధులు, రెళ్ళలపలెం అంగన్వాడీ బిల్డింగ్‌కు పది లక్షల రూపాయల నిధులు, నడింపాలెం గ్రామంలో గల అంగన్వాడి బిల్డింగ్ 10 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆమె మాట్లాడుతూ కొయ్యూరు ను దత్తత తీసుకున్నట్లు ఆమె తెలిపారు. స్థానిక ఎన్నికల్లో సర్పంచులు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు భారీ మెజార్టీతో గెలవాలని కార్యకర్తలను కోరారు. ప్రతి పంచాయతీలోనూ వైయస్సార్ పార్టీ జెండా ఎగరాలి అన్నారు. కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలన్నారు. కొన్ని మండలాల్లో ఏజెన్సీ తీర్మానాలు జరగలేదు కాబట్టి , పంచాయతీ తీర్మానం లు ఇవ్వ లేకపోవడం వల్ల మేజర్ పంచాయతీలు విభజన కాలేదన్నారు. మూడు చోట్ల రాజధానులు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం అన్నారు. గిరిజన ప్రాంత అభివృద్ధికి సాగునీరు , త్రాగునీరు, విద్య , వైద్యానికి పెద్దపీట వేస్తున్న జగనన్నకు మనమందరం కృతజ్ఞతలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బొడ్డేటి మహేష్, జల్లి బాబులు, మండల పార్టీ అధ్యక్షులు సుమర్ల సూరిబాబు, ఉల్లి సూరిబాబు, కునిసెట్టి రాంబాబు, త్రినాధ పడాల్, దూసరి బాబులు, జో రంగి రామారావు, నిమ్మల వీరబాబుతో పాటు మండల స్థాయి అధికారులు, ఎంపీడీవో మేరే రోజ్, ఏవో రెహమాన్, ఏటి డబ్ల్యూ ఓ శ్రీనివాస రావు, ఎం ఈ ఓ బొడం నాయుడు, ట్రైబల్ వెల్ఫేర్ జేఈ సుబ్బారావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎంపీ పర్యటనలో భాగంగా కొయ్యూరు సిఐ వెంకటరమణ, కొయ్యూరు ఎస్ ఐ నాగేంద్ర, సిబ్బందితో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అమరావతి ఆందోళనలపై

## కేంద్ర హోంశాఖ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : అధివృద్ధి వికేంద్రీకరణకు వ్యతిరేకంగా అమరావతి ప్రాంతంలో గత కొంతకాలంగా టీడీపీ చేస్తున్న ఆందోళనలపై కేంద్ర హోంశాఖ కీలక వ్యాఖ్యలు చేసింది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు, బాధ్యత రాష్ట్రాలకు ఉంటుందని కేంద్రం స్పష్టం చేసింది. ఈ మేరకు లోక్‌సభలో చర్చ సందర్భంగా టీడీపీ సభ్యుడు కేశినేని నాని అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సమాధానమిచ్చింది. అధివృద్ధికి విఘాతం కలిగించేలా చట్టవిరుద్ధమైన కార్యక్రమాలు చేపడితే చర్యలు తీసుకునే బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికే ఉంటుందని తెలిపింది.

**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/పిఐ/18-19/189**

1. ఎన్‌డి(వి) వద్ద సిఎస్ఎఫ్ఓ విభాగం యొక్క కంట్రోల్ రూమ్ వద్ద వీడియో వాల్ యొక్క సేకరణ మరియు సంస్థాపన కోసం ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా డిజిటల్ సీలు చేసిన టెండర్లను ఆహ్వానిస్తారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,50,000/-** లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **22 ఫిబ్రవరి 2020 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0242/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఆర్‌టిసి/17-18/183(ఎ)**

1. ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా డిజిటల్‌గా సీలు చేసిన టెండర్లను ఎన్‌డి (వి) వద్ద ఇఎన్‌జి విభాగానికి 01 నం 30/5 టన్నుల డబుల్ గిర్డర్ ఇఒటి క్రేన్ కొనుగోలు కోసం ఆహ్వానిస్తారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 3,05,200/- (ది అడ్మిరల్ సూపరిటెండెంట్, విశాఖపట్నం తరపున)** లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **15 ఫిబ్రవరి 2020 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0239/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను

## సంపాదకీయం

### ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు

సమకాలీన ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే విధానాల కోసం ప్రపంచ ఆర్థిక వార్షిక సదస్సు-2019 స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ప్రారంభమైంది. కానీ సదస్సు ప్రపంచాన్ని పీడిస్తున్న సమస్యలను ఏ మేరకు తీర్చగలదనే ప్రశ్న ఎదురవుతున్నది. ఐదు రోజులు సాగుతుంది. ప్రపంచవ్యాప్తంగా మూడు వేల మంది ప్రతినిధులు హాజరవుతారు. వంద ప్రభుత్వాలు, వెయ్యి ప్రఖ్యాత కంపెనీలు కూడా ఈ సదస్సులో భాగస్వామ్యవుతున్నాయి. ఈసారి డిజిటల్ విప్లవం, వాతావరణ మార్పు, నాలుగవ పారిశ్రామిక విప్లవానంతరం ప్రపంచం ముందున్న సమస్యలు, సవాళ్లను ప్రధానంగా చర్చించాలని నిర్ణయించారు. కానీ ప్రధాన దేశాల భాగస్వామ్యంతో సాగాల్సిన ఈ సదస్సు ఈసారి కళ తప్పిందనే చెప్పాలి. అమెరికా, గ్రేట్‌బ్రిటన్, ఫ్రాన్స్ లాంటి అభివృద్ధి చెందిన దేశాలతోపాటు ఆసియా నుంచి అతి ప్రధానమైన చైనా, భారత్ కూడా హాజరుకావటం లేదు. స్వేచ్ఛా మార్కెట్ విధానాలు ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చించవలసిన తరుణంలో ప్రధాన దేశాలే సదస్సుకు అంత ప్రాధాన్యమివ్వకపోవడం గమనార్హం. ప్రపంచ ఆర్థికస్థితిగతులు, ఎదురవుతున్న సవాళ్ల నేపథ్యంలో ప్రపంచ ఆర్థిక ఫోరం ప్రాధాన్యం మరింత పెరిగింది. ఈ మధ్య అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ తదితర దేశాల్లో జరుగుతున్న ప్రజాందోళనలు దీనికే అద్దం పడుతున్నాయి. కొంతకాలంగా అమెరికా సహా అభివృద్ధి చెందిన యూరప్ దేశాలన్నీ స్వీయ రక్షణ విధానాలను అనుసరించటంతో ప్రపచీకరణ విధానాలు ప్రశ్నార్థకంగా మిగిలాయి. యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వైదొలుగటం, అమెరికా స్వీయరక్షణ విధానాలతో ఎగుమతులు, దిగుమతుల పై ఆంక్షలు విధించటం లాంటి చర్యల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం పడుతున్నది. ఫ్రాన్స్‌లో ప్రజలంతా రోడ్లపైకి వచ్చి ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా నెలల తరబడి ఉద్య మిస్తున్నారు. ఇంధన ధరలు తగ్గించాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు. 2019 సాధారణ ఎన్నికల సన్నాహాలు, ప్రచార పనుల కారణంగా ప్రధాని మోదీ దావోస్ సదస్సుకు హాజరుకావటం లేదన్నది బయటకు కనిపిస్తున్న కారణం. దావోస్ సదస్సులో పాల్గొనక పోవటానికి ట్రంప్, మోదీ తదితరులు స్థానిక కారణాలు చూపుతున్నా, అంతకన్నా ముఖ్యమైన విధానపరమైన అంశాలు కారణమై ఉంటాయన్నది ఊహించవచ్చు. నిన్నమొన్నటి దాకా ప్రపంచీకరణను నెత్తికెత్తుకున్న దేశాలే నేడు జాతీయవాద నినాదాలతో స్వీయరక్షణ విధానాలకు పెద్దపీట వేయటం ప్రధానంగా చెప్పుకోదగినది. వాతావరణ మార్పు ప్రధాన అంశంగా దావోస్ సదస్సులో చర్చనీయాంశం గా ఉన్నా, ప్యారిస్ ఒప్పందం నుంచి అమెరికా వైదొ లుగడం ప్రపంచ దేశాలను హతాశులను చేసింది. ఈ కోవలోనే ప్రపంచ ఆర్థిక సదస్సు ఏ నిర్ణయాలు చేసినా అమలుచేసేవారు కరువైపో తున్న తరుణంలో దానివైపు చూసేవారు లేకపోవటం సహజ పరిణామమని చెప్పక తప్పదు. ఏటా నిర్వహించే వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సమావేశాలకు ముందు అంతర్జాతీయ హక్కుల సంఘం ఆక్స్‌ఫామ్ ప్రపంచ ఆర్థిక స్థితిగతులపై నివేదిక విడుదల చేయటం ఆనవాయితీ. ఈసారి తన నివేదికలో అనేక భీతిగొలిపే విషయాలను ప్రపంచం ముందు ఉం చింది. ప్రపంచవ్యాప్తంగా అశాంతి, సామాజిక ఆందోళనలకు నానాటికీ పెరిగిపోతున్న ఆర్థిక అసమానతలే కారణమని హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా సంపద పెరిగి అభివృద్ధి జరుగుతున్నా ఆర్థిక అంతరాలు పెరిగిపోవటం పట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ, ఈ పరిణామాలు ప్రపంచ శాంతికి ప్రమాదకరమని సూచించింది.

ఆక్స్‌ఫామ్ తన నివేదికలో గణాంకాలతో సహా దేశ దేశా ల అభివృద్ధి తీరును చెబుతూ ప్రపంచవ్యాప్తంగా కుబేరుల సంపద 12 శాతం పెరిగితే, అదే సాధారణ ప్రజలు, పేదల సంపద 11 శాతం క్షీణించిందని తెలిపింది. ప్రపంచ కుబేరులు రోజుకు 250 కోట్ల డాలర్ల సంపద పోగుచేసుకుంటున్నారని అంటూ, సంపద అందరికీ అందకపోవటం అశాంతికి ఆజ్యం పోస్తున్నదని వివరించింది. ఈ నేపథ్యంలోనే భారత్ గురించి కూడా కఠిన వాస్తవాలను తెలియజెప్పింది. దేశంలో ధనవంతుల సంపద 39 శాతం పెరుగగా, జనాభాలో సగభాగం సంపద మూడు శాతం మాత్రమే పెరిగిందని తెలిపింది. దేశంలో 77.4 శాతం సంపద పది శాతంగా ఉన్న ధనవంతుల దగ్గర పోగుపడి ఉండగా, మరోవైపు పది శాతం మంది అంటే 13.6 కోట్ల మంది కనీస అవసరాలు తీర్చుకోలేని స్థితిలో ఆకలి దప్పులతో అలమటిస్తున్నారని వాపోయింది.

## ధూమ పానం వద్దు .. కేన్సర్ బారిన పడవద్దు




శ్రీకాకుళం: కేన్సర్ వ్యాధిపట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రెడ్ క్రాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జగన్మోహన రావు పిలుపునిచ్చారు. ప్రపంచ కేన్సర్ దినోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏడు రోడ్ల కూడలి వద్ద రెడ్ క్రాస్ కార్యకర్తలు, పలు పాఠశాలల విద్యార్థులతో మానవ హారం నిర్వహించి కేన్సర్ పై అవగాహన కలిగించే నినాదాలను చేసారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జగన్మోహన రావు మాట్లాడుతూ కేన్సర్ ఒక భయంకరమైన మహమ్మారి అన్నారు. ధూమ పానం, మద్యం సేవించడం, ప్లాస్టిక్ పదార్థాలను విచక్షణా రహితంగా ఉపయోగించడం వంటి కారణాల వలన కేన్సర్ కు అనేక మంది గురి అగుచున్నారని పేర్కొన్నారు. కేన్సర్ గూర్చి పెద్ద ఎత్తున చర్చించాల్సిన అవసరం ఉందని తద్వారా అవగాహన పెరుగుతుందని అన్నారు. కేన్సర్ కు గురి కాకుండా ముందుగానే అన్ని చర్యలు చేపట్టాలన్నారు. రొమ్ము, ఊపిరితిత్తులు, చర్మం, గొంతుతో సహా శరీరంలోని ఏ అవయవానికైనా కేన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సక్రమమైన ఆహారపుఅలవాట్లు పాటించడం వలన కేన్సర్ భారీన పడకుండా ఉండవచ్చని సూచించారు. ప్లాస్టిక్ సంచులు, కప్పులలో ఆహారపదార్థాలు తీసుకోరాదని, నిల్వ చేయరాదని ఆయన చెప్పారు.

జిల్లా పౌరసంబంధాల అధికారి ఎల్.రమేష్ మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో విపరీతమైన మార్పులు సంభవించాయని తద్వారా కేన్సర్ వంటి భయంకర వ్యాధులకు గురికావడం జరుగుతుందన్నారు. కేన్సర్ వ్యాధికి ప్రత్యేక లక్షణాలు ఏమి ఉండవని, ఏదేని ఒక వ్యాధితో దీర్ఘకాలికంగా అస్వస్థతకు గురి అయినపుడు దానిని కేన్సర్ గా అనుమానించాలని సూచించారు. దిన చర్యలో భాగంగా వినియోగించే వస్తువులలో సైతం కేన్సర్ కారకాలు ఉంటున్నాయని వాటిని గమనించి ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు.

ఆయుష్ వైద్యులు డా.జగదీష్ మాట్లాడుతూ కేన్సర్ కు మానవ తప్పిదాల వలన అధికంగా గురికావలసివస్తుందన్నారు. ధూమపానం వలన కేన్సర్ వస్తుందన్నారు. వ్యాధులకు సకాలంలో సరైన వైద్యం చేయించుకోవాలని తద్వారా భయంకర మహమ్మారి భారీన పడకుండా ఉండగలమన్నారు. వేడి పానీయాలు, ఆహార పదార్థాలు ప్లాస్టిక్ లో వేసుకుని తినడం వలన కేన్సర్ సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు.

విశ్రాంత అదనపు డిఎంహెచ్ఓ డా.కృష్ణమోహన్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో 6 శాతం మంది కేన్సర్ వ్యాధితో బాధపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బాడాన దేవభూషణ రావు, విశ్రాంత జిల్లా విద్యా శాఖ అధికారి బలివాడ మల్లేశ్వర రావు, ఎన్.టి.ఆర్.ఎం. హెచ్ పాఠశాల ఉపాధ్యాయులు బి.రామచంద్రరావు, సెయింట్ పాల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు, పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు వెంకన్న ఆలయ నిర్మాణానికి భూమి పూజ



యానాం : సుమారు 500 సంవత్సరాల చరిత్ర కలిగిన రెడ్డి రాజులు నిర్మించిన భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం పునర్నిర్మాణానికి బుధవారం ఉదయం భూమి పూజ నిర్వహించనున్నట్లు ఆలయ సముదాయ కమిటీ అధ్యక్షులు కాపగంటి ఉమా శంకర్ తెలిపారు స్థానిక కృష్ణాలయం వీధిలో గల మీసాల వెంకన్న కళ్యాణ వెంకన్న గా పేరుగాంచిన ఆలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రభుత్వ భక్తులు ,ప్రజలు అందించే సహాయ సహకారాలతో ఆలయ నిర్మాణానికి సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.

ఈ మేరకు గత నాలుగు రోజులుగా జరుగుతున్న మట్టి తవ్వకాలు తదితర కార్యక్రమాలను చేపట్టారు అదేవిధంగా గుడి నిర్మాణానికి పలు ఆటంకాలు ఏర్పడినప్పటికీ ఎట్టకేలకు ఆలయ నిర్మాణానికి ముహూర్తం ఖరారైంది అని భక్తులు ప్రజలు నాయకులు సహకరించాలని నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

## పంచాంగం

మాసం : మాఘ; తిథి : ఏకదాశి సా.5.51; రోహిణి రా.10.29; ప.వ.2.07ల 3.48;తె.వ.4.13ల 5.51.

బుధవారం 05-02-2020

**మేషం** : మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం. **వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. **మిథునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. **కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. **సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. **కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం. **తుల** :కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. **వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. వృత్తి, వ్యాపారులకు ఆశించినంతగా పురోభివృద్ధి ఉండదు. ఉద్యోగస్తులు పదోన్నతి కోసం చేసే యత్నాలు కొంతవరకు సఫలం అవుతాయి. ప్రయాణాలు, ఇతర కార్యక్రమాలు వాయిదా పడతాయి. నిరుద్యోగులు ఉద్యోగాలకై చేయు ప్రయత్నాలు ఆశాజనకంగా సాగుతాయి. **ధనుస్సు** : స్త్రీలకు అలం కరణలు, విలాస వస్తువుల మీద మక్కువ పెరుగుతుంది. ఉద్యోగస్తులు తోటివారి నుండి ఆహ్వానాలు అందుకుంటారు. ఒక ముఖ్య విషయమై న్యాయసలహా పొందవలసి వస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి శుభదాయకం. ప్రైవేటు సంస్థల్లోని వారికి ఊహించని మార్పులు సంభవిస్తాయి. ప్రేమికులు శుభవార్తలు వింటారు. **మకరం** :గృహంలో మార్పులు, చేర్పులకై చేయు ప్రయత్నాలు వాయిదా పడతాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో శ్రద్ధ వహిస్తారు. ఒక విషయంలో మీ జీవిత భాగస్వామి సలహా పాటించటంవల్ల కలసి రాగలదు. ఉపాధి పథకాల దిశగా నిరుద్యోగుల ఆలోచనలు ఉంటాయి. విదేశీయాన యత్నా లలో ఆటంకాలు తొలగిపోగలవు. పరోపకారానికి పోయి సమస్యలు తెచ్చు కోకండి. **కుంభం** :ఉద్యోగస్తులు అధికారులతో ఏకీభవించలేరు. ఏజెంట్లకు, బ్రోకర్లకు పురోభివృద్ధి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్ల విషయంలో ప్రతికూలతలు, చికాకులు ఎదురవుతాయి. **మీనం** : మిత్రుల నుండి ఒక ముఖ్య సమాచారం అందుకుంటారు. విద్యార్థినులు పట్టుదలతో శ్రమించిన సత్ఫలితాలు సాధించగలరు. క్రయవిక్రయాలు సామాన్యం. కొత్త కొత్త వ్యాపార రంగాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. ముఖ్యుల గురించి ధనం వెచ్చిస్తారు.

## రఘు విద్యార్థులతో జాను సందడి



భీమునిపట్నం: భీమిలి మండలం దాకమర్రి లో ఉన్న రఘు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం సాయంత్రం జాను యూనిట్ సందడి చేసింది. ఈ యూనిట్ లో హీరో శర్వానంద్, హీరోయిన్ సమంత, చిత్ర నిర్మాత దిల్ రాజు, రఘు కళాశాల విద్యార్థులతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా శర్వానంద్ సమంతా లు మాట్లాడుతూ ఈ సినిమా ప్రతి ఒక్కరు చూడవలసిన సినిమాని మంచి మెసేజ్ తో కూడిన చిత్రం అని చెప్పారు ఈనాడు ఏడో తారీఖు న రిలీజ్ అవుతుందని అందరూ సినిమా ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కామేశ్వరరావు వైస్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన అప్పన్న ఆలయం అనువంశిక ధర్మకర్త పి.అశోక్‌గజపతిరాజు




సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం మరియు దేవస్థానం ఆధ్వ ర్యంలో జరగతున్న వివిధ అభివృద్ధి పను లను సింహాచలం దేవస్థానం ఆలయ అను వంశికధర్మకర్త శ్రీ పూసపాటి గజపతి రాజు కుటుంబ సమేతంగా మంగళవారంనాడు పర్య టించి పరిశీలించారు. ముందుగా భైరవ వాక దగ్గర దేవస్థానం పెంచుతున్న గంధపు మొక్కలను పరిశీలించారు అనంతరం గోశాల మరియు మెట్ల విస్తరణ పనులు తొలిపావంచ వద్ద నూతనంగా నిర్మించిన వాణిజ్య సము దాయం మొదలగు పనులను పరిశీలించి అధికారులకు సూచనలు సలహాలు చేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ ఎం.వేంకటేశ్వర రావు ఇంజనీరింగ్ అధికారులు డీ ఈ రమణ ఈ ఈ మల్లేశ్వర రావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గోవుల్లు తెల్లన..
# గోధూళి ఎర్రన..

## సంకీర్తన





### ఆవులోని ఔషధ గుణగణాలు

అటామిక్ రేడియేషన్ నుంచి రక్షణ పొందగల సర్వాధిక శక్తి ఆవు పాలలో వుందని రష్యా శాస్త్రవేత్త శిరోవిచ్ ఆనాడే గుర్తించాడు. పారవేసిన పదార్థాలు ఆవులు తిన్నప్పటికీ వాటి పాలు స్వచ్ఛమైనవిగా ఉంటాయి.

ఇండ్లల్లో వాకిళ్లను ఆవుపేడతో అలికితే వారు రేడియో ధార్మిక కిరణాల నుంచి సురక్షితంగా ఉంటారు. పాలు తాగితే హృదయ సంబంధరోగాలు దూరమవుతాయి. అదేవిధంగా శరీరంలోని చురుకు దనాన్ని కలిగిస్తాయి.

జ్ఞాపకశక్తికి ఆవు శ్రేష్ఠమైనది. ఆవు నెయ్యిని వేడి చేస్తే దానివల్ల వచ్చే పొగ వాతావరణ కాలుష్య రహితం చేస్తుంది. నెయ్యితో యజ్ఞయాగాదులు నిర్వహిస్తే రేడియో ధార్మిక కిరణాల నుంచి రక్షణ అభిస్తుంది.

ఆవు దాని సంతతి వినిపించే శబ్దాలతో మానవుల్లోని మానసిక వికారాలు నిర్మూలమవు తాయి. ఆవు పేడలో కలరా వ్యాధిలోని క్రిములను నాశనం చేయగల లక్షణాలు ఉన్నాయని ప్రముఖ వైద్యులు పరిశోధనలో తెలిపారు. క్షయ రోగులను కొద్ది రోజులు గోశాలలో ఉంచితే ఆవు పేడ, ఆవు మూత్రం యొక్క వాసనలకు క్షయ రోగం నాశనమవుతుంది. ఒక తులం నెయ్యితో యజ్ఞం నిర్వహిస్తే ఒక టన్ను ఆక్సిజన్ పెరుగుతుంది.

పశువధశాలల వల్ల భూకంపాలు సంభవిస్తా యని పూర్వీకులు పేర్కొన్నారు.



27వ వార్డు జోన్-3 కార్యాలయం ఎదురుగా జివియంసి మంచినీటి సరఫరా పైప్‌లైన్ పగిలి మంచి నీరు వృధాగా పోవడం చూసిన ప్రజలు వార్డు మాజీ కార్పొరేటర్ వానపల్లి రవికుమార్‌కు ఫిర్యాదు చేశారు. తక్షణమే జివియంసి వాటర్‌వర్క్స్ సిబ్బందికి తెలియచేసి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, పైప్‌లైన్ పగిలి మరమ్మతులు చేయాలని కోరారు. సిబ్బంది సమస్యను పరిష్కరించారు. జివియంసి అధికారులకు, సిబ్బందికి రవికుమార్ కృతజ్ఞతలు తెలియచేశారు.


ఆర్.సి.నెం.62/2020/సి.స/తే/1-02-2020

తహసిల్దార్ వారి కార్యాలయం, సీతమ్మధార

**పత్రికా ప్రకటన**

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ రామనాథన్ రామ్ రతన్, తండ్రి వి.కె.రామ్ రతన్, డోర్ నెం. 4-69-17, ప్లాట్ నెం.104, లాసన్స్ బే కాలనీ, పెదవాల్తేర్, విశాఖపట్నం వారు ఈ క్రింది పట్టికలో తెలిపిన స్తలమునకు నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము (గజములలో) |
|---|---|---|
| పెదవాల్తేర్ | 46/4 Part | 55 Sq.Yards (Undivided & Unspecified) |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసిల్దార్, సీతమ్మధార వారికి లిఖిత పూర్వకముగా తెలియ జేయవలసినదిగా కోరడమైనది.

తహసిల్దార్
సీతమ్మధార మండలం



రిక. నెం.65/2020/సి.స/తే/1-02-2020

తహసిల్దార్ వారి కార్యాలయం, సీతమ్మధార

**పత్రికా ప్రకటన**

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీమతి ఆత్మకూరి లక్ష్మి, భర్త ఎ.వి.ఎ.రాజు, కె.ఆర్.ఎం. కాలనీ, మద్దిలపాలెం, విశాఖపట్నం వారు ఈ క్రింది పట్టికలో తెలిపిన స్తలమునకు నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వేనెం. | విస్తీర్ణము (గజములలో) |
|---|---|---|
| మద్దిలపాలెం | 52/3P | 160 |

పైన తెలిపిన భూమికి నిరభ్యంతర ధృవీకరణ పత్రము (NOC) మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినముల లోగా శ్రీ తహసిల్దార్, సీతమ్మధార వారికి లిఖిత పూర్వకముగా తెలియ జేయవలసినదిగా కోరడమైనది.

తహసిల్దార్
సీతమ్మధార మండలం



**IN THE HONOURABLE COURT OF THE Vth ADDL.JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.763/2019**

**Between:**
**M/s. Lakshmi Finance,**
**Rep.by its Special Power of Attorney Holder,**
**Kondra Anand ...Plaintiff**
**And:**
**Yechuri Chittibabu & another ...Defendants**

**NOTICE**

**To,**
**D-2) Chatti Appalaswamy, S/o Chatti Suryanarayana, Hindu, aged 38 years, D.No.11-25, Sivalayam, Chattivanipalem, Autonagar, Visakhapatnam- 530044.**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **03-03-2020 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

**TULALA VENKATESWARA RAO,**
**KURUMUJI KOTESWARA RAO,**
**Advocates**
**Kancharapalem,**
**Visakhapatnam.**
**Cell No: 9985747149**


## ఎల్ఐసిలో ప్రభుత్వ వాటాలను దశలవారీగా విక్రయించడానికి నిరసనగా

# ప్రభుత్వ ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం




పెద్దాపురం : 2020-21వ ఆర్థిక సంవత్సరము కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ప్రభుత్వరంగ సంస్థ అయిన భారతీయ జీవిత బీమా సంస్థ (LIC) లో ప్రభుత్వ వాటాలను దశల వారీగా విక్రయించడానికి నిరసనగా, ప్రభుత్వ ప్రతిపాదనలు విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ, జీవిత భీమా సంస్థ (LIC) కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. 40 కోట్లు మంది పాలసీ దారుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకోకుండా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో ప్రతి ఏడాది 10 వేల కోట్లు వివిధ పన్నుల రూపంలోనూ, 2 వేల కోట్లు పై బడి డివెడెంట్ల రూపంలోనూ ప్రభుత్వానికి ఎల్.ఐ.సి అందిస్తుందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి ప్రాజెక్ట్‌కు వడ్డీలేని రుణాలను ఎల్ఐసి అందిస్తుందని అన్నారు. ప్రజలకు నమ్మకం కల్పించడంలో ఎల్.ఐ.సి ముందు స్థాయిలో ఉందని ఆసియాలోనే అది పెద్ద ఇన్స్యూరెన్స్ కంపెనీగా అనేక అవార్డులని సొంతం చేసుకుందని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి ఉపయోగపడే ఎల్.ఐసిని కార్పోరేట్లకు అప్పగించే పని కేంద్రప్రభుత్వం చేయదలచుకుందని దీనిని వెంటనే విరమిం చాలని డిమాండ్ చేశారు. సందర్భంగా సంస్థలు పనిచేస్తున్న క్లాస్ వన్ ఆఫీసర్స్ అసోసియేషన్, రెవర్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్, క్లాస్ మరియు ఎంప్లాయీస్ అసోసియేషన్ మరియు సంస్థ ఏజెంట్లు దర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 12-15 ని లనుండి. 01-15 ని లవరకు నిరసన కార్యక్రమం జరిగింది. ఎల్ఐసి క్లాస్ వన్ అదికారుల సంఘం నాయకులు డి.నాగేశ్వర రావు, డవలప్ మెంట్ ఆఫీసర్స్, సాయి శ్రీనివాస్, కిరణ్, శ్రీనివాస్, ఎల్.ఐ.సి 3,4 ఉద్యోగుల సంఘం నాయకులు అప్పారావు, కోదండరామయ్య, ఏజెంట్ల సంఘం అధ్యక్షులు పి.రెడ్డమ్మ, కార్య దర్శి జి.సత్య నారాయణ, సిఐటియు నాయకులు సిరపురపు శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, డి. క్రాంతి కుమార్, నీలపాల సూరిబాబు, కూనిరెడ్డి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

# అన్యాయంగా భూములు లాక్కొంటే ఆందోళన



పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు

నాతవరం : అన్యాయంగా భూములు లాక్కొంటే ఆందోళన చేపడతామని సిపిఎం పార్టీ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, మండల కార్యదర్శి అడిగర్ల రాజు అన్నారు. మంగళవారం నాతవరం మండలం మన్యపురట్ల గ్రామంలో దళిత కుటుంబం నందిక రాజులమ్మ, కుమారుడు అప్పారావు భూమి సర్వే నెంబరు 120.2లో 0.70 సెంట్లను సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల రెవెన్యూ అధి కారులు మన్యపురట్ల గ్రామంకు ఇళ్ల స్థలాల నిమిత్తం దళిత కుటుంబం నివాసం ఉంటూ జీవిస్తున్న 0.70 సెంట్ల గాడి పల్లం, జిరాయితీ భూమిని బలవంతంగా లాక్కొ నేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఈ గ్రామంలో ఇళ్ల స్థలాలకు యోగ్యమైన భూములు ఉండగా, రాజకీయ కారణాలతో మండల రెవెన్యూ అధికారులు కక్ష పూరితంగా ఇలా వ్యవహ రిస్తున్నారని మా పరిశీలనలో తేలిందన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు తమ నిర్ణయాన్ని విరమించు కోవాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో నందిక అప్పారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# 'బ్రదర్ హుడ్ బైక్ జర్నీ-3'కార్యక్రమం




బ్రదర్ హుడ్ బైక్ జర్నీ-3 కార్యక్రమంలో మాట్లాడుతున్న పవన్‌కుమార్

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరంలో బ్రదర్ హుడ్ బైక్ జర్నీ-3 కార్యక్రమంలో భాగంగా పూల్వామాలో గత ఏడాది ఫిబ్రవరిలో జరిగిన దాడి తరువాత భారత సైన్యంలో మనోధైర్యాన్ని కలిగించే విధంగా ఈ ఏడాది అదే రోజు భారతీయులంతా దేశవ్యాప్తంగా "ఐ స్టాండ్ ఫర్ ద నేషన్" కార్యక్రమాన్ని నిర్వహించాలని అమలా పురానికి చెందిన ఆకొండి.పవన్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా ఆకొండి సింహాచలం సర్వీసు ట్రస్ట్ అధ్యక్షుడు "బ్రదర్ హుడ్ బైక్ జర్నీ-3" పేరిట జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాల్లో పర్యటించి అందరినీ చైతన్య పరుస్తున్నారు.ఇందులో భాగంగా మంగళవారం అన్నవరం శ్రీ సత్యదేవా డిగ్రీ కాలేజీలో విద్యార్దులను ఉద్దేశించి మాట్లాడుతూ...

పూల్వామాలో గత ఏడాది ఫిబ్రవరి లో ఘటన జరిగి ఏడాది జరిగింది.కావున అదే రోజున విద్యార్థులు జాతీయ గీతాన్ని ఆలపించి 2 నిముషాలు మౌనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా భారత సైన్యం త్యాగాలను విద్యార్థులకు ఆయన వివరించారు.

# ఆశ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకున్న వైద్య సిబ్బంది



కొయ్యూరు : మండలంలో రేవెళ్ళు పంచాయతీ, ఆర్. కంటారం గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త కవిలి కోటమ్మ, అనారోగ్యంతో బాధపడుతూ గత సంవత్సరం నవంబర్ 19న మ ృతి చెందింది. ఆమె మృతి చెందడంతో కుటుంబం ఇబ్బందులు పడుతుండ టంతో, కొయ్యూరు వైద్యాధికారి శ్యామల, సేవా దృక్పథంతో ఆ కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం తన సిబ్బందితో కలిసి అందజేశారు. అయితే తోటి ఆశా కార్యకర్తలు కోటమ్మ కుమార్తెకు అదనంగా అందరూ కలిపి 13 వేల రూపాయలను కుమార్తె పద్మకు కు ఆశా డే రోజు మంగళవారం కావడంతో పద్మ కు అందజేశారు. ఆశా కార్యకర్తలు ఆ కుటుంబానికి చేయూత ఇచ్చినందుకు, వైద్యాధికారి శ్యామల ఆశకార్యకర్తలకు క ృతజ్ఞతలు తెలిపారు.

# అమ్మవారి దయ అపారమైనది

### - ఆకెళ్ళ విభీషణ శర్మ

విశాఖపట్నం : వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో వైదిక సాంప్రదాయ రీతిలో శ్రీ గీతాభవన్‌లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ లలితా పరాభట్టారికా అమ్మవారి సన్నిధిలో సామూహికంగా కోటి కుంకుమార్చనలో భాగంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రతినిధి అకెళ్ళ విభీషణ శర్మ హాజరైనారు. అనంతరం ఆయన భక్తులనుద్దేశించి ప్రసంగిస్తూ లోకకళ్యాణార్థం నిర్వహించే ఇటువంటి వైదిక కార్యక్రమాలు సృష్టికి రక్షగా నిలుస్తాయన్నారు. అమ్మవారి దయ అపారమైనదని అమ్మవారిని భక్తితో ఆరాధిస్తే సర్వత్రా శుభములు కలగడమే కాకుండా మహిళలు సుమం గళిలుగా జీవిస్తారని తెలిపారు. అన్నమయ్య సంకీర్తనకి భగవద్గీతకి గల ఆంతరంగిక వైశిష్ట్యాన్ని తెలియజేశారు. శ్రీ గీతా ప్రచార సమితి చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. శ్రీ గీతా ప్రచార సమితికి నిస్వార్ధ సేవలందిస్తున్న వై. కృష్ణమూర్తి గారిని ఘనంగా సత్కరించి వారి ఆధ్యాత్మిక సేవలను శ్లాఘించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమార్చన నిర్వహించి శ్రీ లలితా సహస్రనామాన్ని సామూహికంగా పారాయణం చేశారు. అనంతరం అమ్మవారికి దూప, దీప, నైవేద్యములు, మంగళహారతి, మంత్ర పుష్పములు భక్తితో సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షులు వై.కృష్ణమూర్తి, అధ్యక్షులు సిహెచ్.విశ్వేశ్వర రావు, ఉపాధ్యక్షులు పి.జగన్‌మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం.వనజా దేవి, కోశాధికారి జి.వి.ఆర్. ప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికీ తీర్థ ప్రసాదం, అన్న ప్రసాదం వితరణ చేయడమైనది.

## నిబంధనల పేర

# పింఛన్లు రద్దు చేయడం దుర్మార్గం

### అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలి



విశాఖపట్నం : జివిఎంసి పరిధిలో వివిధ నిబంధనలు పేరుతో సుమారు 7 వేల మందికి పైగా పెన్షన్‌దార్ల పేర్లు తొల గించారు. వీరికి పెన్షన్స్ తిరిగి పునరుద్ధ రించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖ నగర కమిటీ డిమాండ్ చేస్తున్నది. లబ్ధిదార్ల ఇంటిలో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ఆదాయపన్ను పరిధిలో ఉన్నారని, నెలకు 300 యూని ట్లకు మించి విద్యుత్ వినియోగిస్తున్నారని ఆధార్‌లో వయస్సు తేడా ఉందని, 750 చ॥ అడుగుల విస్తీర్ణం కలిగిన ఇళ్ళు ఉందని ఇలా అనేక నిబంధనలు పేరుతో 7 వేలమందికి పైగా పెన్షన్‌దార్లకు పెన్షన్ ఆపివేశారు. కాని ఇందులో పేద ప్రజలు, దివ్యాంగులు, వయోవృద్ధులలో ఎక్కువ మంది రేకుల షెడ్‌లలో, పూరిగుడెసలలో నివసించేవారే ఉన్నారు. అలాగే ఒకే ఇంటిలో రెండుమూడు కుటుంబాలు ఉండడం వల్ల విద్యుత్ ఎక్కువ వినియోగం అవుతుందని, అలాగే ఇంటిలో అద్దెకి ఉన్న పేదవారని కూడా గుర్తించకుండా పెన్షన్లు రద్దుచేయడం దుర్మార్గం. రాష్ట్ర ప్రభుత్వం పేద అవ్వలకు, చెల్లెల్లకు ఆదుకుంటానని పెన్షన్లు అందరికీ అందిస్తామని చెప్పి ఇప్పుడు షరతులు పెట్టి తొలగించడం ఎక్కడ పద్ధతి? కావున జివిఎంసి అధికార్లు వెంటనే స్పందించి అర్హులందరికీ పెన్షన్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# నర్సీపట్నంలో ఏసిబి దాడులు



నర్సీపట్నం : విశాఖజిల్లా మాకవరపాలెం మండలం కోఆపరేటివ్ బ్యాంకులో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న శీరంరెడ్డి గోవింద్ ఇంటిపై ఏసిబి అధికారులు మంగళవారం ముమ్మరంగా దాడులు చేశారు. ఆదాయాలకు మించి ఆస్తులను కలిగి ఉన్నారనే ఆరోపణలపై తనిఖీ నిర్వహిస్తున్నారు. ఏసిబి అధికారులు గోవింద్ ఇంటితో పాటు, బంధువులు ఇళ్లపై మూడు చోట్ల ఏకకాలంగా దాడులు నిర్వహిస్తున్నారు. మాకవరపాలెం, గిడుతూరు, బలిఘట్టం, నర్సీపట్నం శారదానగర్‌లో దాడులు నిర్వహిస్తున్నారు. ఈ దాడుల్లో ఏసిబి అడిషనల్ ఎస్పీ షికీలాబేగం, సిఐ ఘఫూర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.


**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.1327/2019**

**Between:**
**M/s. Varun Leasing,**
**Rep.by its Special Power of Attorney Holder,**
**Polipalli Appala Raju ...Plaintiff**
**And:**
**Aythi Rajesh & another ...Defendants**

**NOTICE**

**To,**
**D-1) Aythi Rajesh, S/o Kanna Rao, Hindu, Aged 24 years, Flat No.103, Vinayaka residency, Kishore Layout, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173.**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **04-03-2020 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

**TULALA VENKATESWARA RAO,**
**KURUMUJI KOTESWARA RAO,**
**Advocates**
**Kancharapalem,**
**Visakhapatnam.**
**Cell No: 9985747149**



**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.1324/2019**

**Between:**
**M/s. Lakshmi Finance,**
**Rep.by its Special Power of Attorney Holder,**
**Kondra Anand ...Plaintiff**
**A n d:**
**Gujju Suguna & 2 others ...Defendants**

**NOTICE**

**To,**
**D-1) Gujju Suguna, W/o G.Srinu, Hindu, Age 32 Years, D.No.2-6-68, M.V.P.Colony, Sector-IX, Opp: Sivalayam, Fisherman Colony, Visakhapatnam- 530017.**
**D-3) Gujju Srinu, S/o G.Papa Rao, Hindu, Age 41Years, D.No.2-6-68, M.V.P.Colony, Sector-IX, Opp: Sivalayam, Visakhapatnam- 530017**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **04-03-2020 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

**TULALA VENKATESWARA RAO,**
**KURUMUJI KOTESWARA RAO,**
**Advocates**
**Kancharapalem,**
**Visakhapatnam.**
**Cell No: 9985747149**



**IN THE HONOURABLE COURT OF THE IVth ADDL.JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.746/2019**

**Between:**
**M/s. Lakshmi Finance,**
**Rep.by its Special Power of Attorney Holder,**
**Kondra Anand ...Plaintiff**
**And:**
**Kosetty Srinu & another ...Defendants**

**NOTICE**

**To,**
**D-1) Kosetty Srinu, S/o K.Appalaswamy, D.No.1-47, Yathapeta, Hindu, aged 26 years, Near: Bangaramma Temple, V.Juttada, Pendurthy (Mdl), Visakhapatnam -531173.**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **03-03-2020 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

**TULALA VENKATESWARA RAO,**
**KURUMUJI KOTESWARA RAO,**
**Advocates**
**Kancharapalem,**
**Visakhapatnam.**
**Cell No: 9985747149**



**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM**
**O.S.1362/2019**

**Between:**
**M/s. Varun Finance,**
**Rep.by its Special Power of Attorney Holder,**
**Kondra Anand ...Plaintiff**
**A n d:**
**Silparasetty Sujatha & 2 others ...Defendants**

**NOTICE**

**To,**
**D-3) Mohammad Alim, S/o Vali, Hindu, aged 47 years, H.No.3-1-100, Sirasapalli, Rajupalem, Valluru, Anakapalli (Mdl), Visakhapatnam Dist-531019.**

Please take notice that the above named plaintiff has instituted the above suit against you. You are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed, and the matter stands posted to **02-03-2020 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

**TULALA VENKATESWARA RAO,**
**KURUMUJI KOTESWARA RAO,**
**Advocates**
**Kancharapalem,**
**Visakhapatnam.**
**Cell No: 9985747149**

## మహిళా సంరక్షణ కార్యదర్శులకు
# ఐసిడిఎస్ సర్వీసులపై శిక్షణ కార్యక్రమం




పెద్దాపురం : మహిళల సంరక్షణతో పాటు వారికి చట్టా లపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత మహిళా సంరక్షణ కార్య దర్శులపై ఉందని పెద్దాపురం మండల అభివృద్ధి అధికారి ఎ.రమణారెడ్డి పేర్కొన్నారు. బుధ వారం స్థానిక వెలుగు కార్యా లయంలో పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గ్రామ, వార్డు సచివాలయాలకు నియమింపబడిన మహిళా సంరక్షణ కార్య దర్శులకు ఐసిడిఎస్ సర్వీసులపై శిక్షణ కార్యక్రమం జరిగింది. పెద్దాపురం సిడిపివో పి.సావిత్రి అధ్యక్షతన ఈ శిక్షణ కార్యక్రమంలో పెద్దాపురం ఎంపిడిఓ ఏ.రమణారెడ్డి మరియు తహశీల్దార్ కె.పద్మావతి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రమణారెడ్డి మాట్లాడుతూ మహిళా సంరక్షణ కార్యదర్శులు మహిళల రక్షణతో పాటు వారికి చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అదేవిధంగా సచివాలయ పరిధిలోని ఐసిడిఎస్ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి, అంగన్వాడీ కేంద్రాలలో పని తీరును ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలని తెలిపారు. మహిళల సంరక్షణకు ప్రభుత్వం చేపడు తున్న కార్యక్రమాలు, చట్టాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి సమస్యను క్షేత్ర స్థాయిలో పరిష్కారం చేయడానికి ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టిందని, ఈ వ్యవస్థ పనితీరు ఆధారంగా ప్రభుత్వ ఆకాంక్ష నెరవేరడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయా లని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కె.పద్మావతి మాట్లా డుతూ మహిళా సంరక్షణ కార్య దర్శులు వారి సచి వాలయాల పరిధిలోని మహిళలకు ప్రభుత్వం ఐసిడిఎస్ ద్వారా అందజేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా సచివాలయ పరిధిలో బాల్య వివాహాల నివారణకు చర్యలు తీసుకోవడంతో పాటు,వాటిపై మహిళలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దిశ చట్టం, గృహహింస చట్టం, లైంగిక వేధింపులు నుండి రక్షణ, మహిళలు, పిల్లల భద్రతకు అవసరమైన రక్షణ చర్యలు,వరకట్న నిషేధ చట్టం,తదితర అంశాలపై మహిళలకు అవహగాన కల్పించాలని అన్నారు.అంతేకాకుండా మహిళలకు ప్రభుత్వం అందజేస్తున్న పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సామర్లకోట మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసు బాబు,పెద్దాపురం పోలీసు స్టేషన్ రైటర్ నాగ భూషణం, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సచివాలయాల మహిళ సంరక్షణ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో మదర్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలకు అవార్డు




సబ్బవరం : మండల కేంద్రంలోని ఉన్న స్థానిక మదర్ చారిట బుల్ ట్రస్ట్ గత ఆరు సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి జాతీయస్థాయిలో ట్రూ వే లైఫ్ ఫౌండేషన్ వారు గ్రేట్ హ్యుమానిటి అవార్డు 2020 లభించింది. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో హరిహర కళా భవనంలో జరిగిన సమావేశంలో విశాఖ జిల్లా సబ్బవరం మండలం మదర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వి సత్య గంగరాజు కి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషనర్ వి బి కృష్ణమోహన్, యూనివర్సిటీ ప్రొఫెసర్ సిహెచ్ రేఖారావు చేతుల మీదగా గ్రేట్ హ్యుమానిటి అవార్డు 2020 అందజేశారు . ఈ సందర్భంగా మదర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు వి సత్య గంగరాజు మాట్లాడుతూ మా ట్రస్ట్ చేస్తున్న సేవలకు జాతీయ స్థాయిలో అవార్డు లభించినందుకు తమ ఆనందాన్ని హర్షాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మదర్ చారిటబుల్ ట్రస్టు డైరెక్టర్ పి శ్రీనివాసరావు ఫిలిం ఇండస్ట్రీ రాజేంద్రప్రసాద్, దివ్య జ్ఞాని, మిమిక్రీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన చెంగయ్య అవయవాలను ఆసుపత్రికి దానం చేసిన కుటుంబ సభ్యులు


పాశం చెంగయ్య

విశాఖపట్నం : సుదీర్ఘకాలం విశాఖపట్నం జ్ఞాన నికేతన్ హైస్కూల్ లో ఉపాధ్యాయుడిగా పనిచేసిన పాశం చెంగయ్య అనారోగ్యంతో ఆదివారం మరణించారు. వారు చాలా కాలం కిందటే భార్య సావిత్రమ్మతో కలసి శరీర అవయువ దానం చేస్తూ విల్ రాసి ఇచ్చారు. వారి అంతిమ కోరిక ప్రకారం ఎల్.వి.ప్రసాద్ ఐ ఆసుపత్రి వారికి నేత్ర దానం, ఆంధ్రా మెడికల్ కాలేజి వారికి పార్థివ దేహం దానం చేశారు. సావిత్రి బాయి పూలే ఎడ్యుకేషనల్ & ఛారిటబుల్ ట్రస్టు నూకరాజు, జె.రాం ప్రభు ఆధ్వర్యంలో మంగళ వారం చెంగయ్య పార్థివ దేహాన్ని వారి కుటుంబ ఏఎంసికి సభ్యులు అందజేశారు.

# కిరణ్ బేడి మన ఊరి అభివృద్ధికి ఏమైనా చేసిందా : మంత్రి మల్లాడి



యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్ బేడీ అభివృద్ధి సంక్షేమానికి ఆటంకంగా మారిందని యానాం పర్యటనలో నిరసన వ్యక్తం చేస్తానని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు ఈ మేరకు తన స్వగృహంలో ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు కిరణ్ బేడి లెఫ్టెంట్ గవర్నర్ గా బాధ్యతలు స్వీకరించినప్పుడు నుండి ఇప్పటికే రెండుసార్లు యానాం లో పర్యటించారని తన పర్యటన వల్ల ఈ ప్రాంతానికి నష్టం మే తప్ప ప్రయోజనం లేదన్నారు.

పేదలకు అందించే ఉచిత బియ్యాన్ని , రైల్వే ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా అందించే ఆర్థిక సహాయాన్ని అడ్డుకుంటున్నారని అదేవిధంగా అభివృద్ధికి సైతం ఆటంకంగా మారారన్నారు మూడోసారి ఈనెల ఆరో తేదీన యానం పర్యటనకు వస్తున్న కిరణ్ బేడీ కి యానాం ప్రజలు స్వాగతం పలితారో లేక నిరసన తెలిపుతారో మీరే ఆలోచించుకోండి అని ఆయన పిలుపునిచ్చారు ఇంజనీరింగ్ కళాశాల, జిప్మర్ ఆసుపత్రి బ్రాంచ్, ఆయుష్ ఆసుపత్రి ,ఠాగూర్ కల్చరల్ సెంటర్ , వెంకటేశ్వర స్వామి గుడి తదితర అభివృద్ధి పనులకు ఆటంకాలు చేయడమే కాకుండా వరద పరిరక్షణ గట్టు నిర్మాణానికి సంబంధించిన పనులు సైతం నిలిపి వేసే విధంగా చర్యలు చేపడుతుందన్నారు అమె పర్యటన వలన ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుంది.

అలాగే సమస్యలు పరిష్కారం కానీ జరగడం లేదన్నారు పర్యటనలో భాగంగా ఏడో తేదీ ఉదయం యానం ప్రాంతంలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించడం సరికాదన్నారు విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో పాఠాలు చెప్పడం మాని సమావేశాలు ఏర్పాటు చేయడం సరికాదన్నారు మూడున్నర సంవత్సరాలుగా పుదుచ్చేరి వ్యాప్తంగా కిరణ్ బేడి అభివృద్ధి, సంక్షేమా లకు ఆటంకాలు కలిగిస్తూనే ఉంది అన్నారు.

# ఈ నెల 6న నర్సీపట్నం సీపీఐ కార్యాలయ నిర్మాణంకు శంకుస్థాపన

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామునాయుడు



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు

నర్సీపట్నం : ఈనెల 6న నర్సీపట్నంలో సిపిఐ పార్టీ కార్యాలయం నిర్మాణం కొరకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రాము నాయుడు తెలిపారు. నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామునాయుడు మాట్లాడుతూ ఈ శంకుస్థాపన కార్యక్రమంకు ముఖ్య అతిధిగా సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఆంజనేయుడు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి.సత్యనారాయణ మూర్తి హాజరవు తారన్నారు. అమరజీవి కామ్రేడ్ మేకా సూరిబాబు గిరిజన ప్రాంత ముఖద్వారం నర్సీపట్నంలో పార్టీ కార్యాలయంలో నిర్మించాలని ఏజెన్సీ ప్రజల సమస్యలు నర్సీపట్నం ప్రాంత ప్రజల యొక్క సమస్యలు పరిష్కారం కొరకు, ఆ పార్టీ కార్యక్రమాలు నిర్వహించుటకు కేంద్రంగా ఉండాలన్నారు. స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామ రాజు భవనం, కీర్తిశేషులు కామ్రేడ్ గొట్టేటి దేముడు పేరుతో సమావేశ మందిరంగా నిర్మించుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. కామ్రేడ్ జెవి.సత్యనారాయణమూర్తి స్ఫూర్తితో విశాఖజిల్లా పార్టీ వారు చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమంకు పార్టీ కార్యకర్తలు, సభ్యులు, సానుభూతిపరులు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి.గురుబాబు, నర్సీపట్నం పట్టణ కార్యదర్శి రుత్తల అప్పలనాయుడు(బుజ్జి) పాల్గొన్నారు.

# ఘనంగా రజకుల బల్లల పండుగ సంబరాలు






అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక రజకులు కాదులూరి దంగేటి,తాతపూడి కుటుంబాలు ఆధ్వర్యంలో మంగళవారం బల్లల పండుగ సంబరాలు సాంప్రదాయ పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. ముందుగా రజకులు అందరూ కలిసి కొండదిగువన తొలి పావంచాల వద్ద నుంచి ఊరేగింపుగా స్థానిగ గోడే వారి తోట వద్దకు చేరుకుని అక్కడ తమ ఇష్ట దైవానికి నైవేద్యములు సమర్పించి పండుగను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక రజకులు అందరూ పాల్గొని పండుగను దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యులు పర్వత. పూర్ణ చంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

ఆయనను స్థానిక రజకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇండియావుడ్ ఎగ్జిబిషన్‌కు విశాఖ వాసులు

విశాఖపట్నం : బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్లో ఈనెల 27 నుంచి మార్చి 2వ తేదీ వరకూ అతిపెద్ద నాలెడ్జ్ షేరింగ్ షో నిర్వహించనున్నట్లు నార్న్‌బెర్గ్‌మెస్సే సీఈవో పీటర్ ఒట్టోమెన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 11వ ఎడిషన్లో ఫర్నిచర్ తయారీ యంత్రాలు, ముడి పదార్థాలు, ప్యానెల్లు, హార్డ్‌వేర్, ఉపకరణాల కోసం ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. మేక్ ఇన్ ఇండియాలో భాగంగా హైదరాబాద్, సికింద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం, అనంతపూర్, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, తిరుపతి ప్రాంతాల నుంచి 20 మందికి పైగా ప్రదర్శనకారులు ఈ షోలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఎలైట్ లామినేట్స్ ప్రైవేట్ లిమిటెడ్, అర్చనాలోక్ ట్రేడింగ్ కంపెనీ, ఎన్ఆర్ సిఎన్సి తదితర సంస్థలు ఈ మెగా షోలో భాగంగా ఉన్నాయన్నారు. ఇండియావుడ్ 875 మందికి పైగా ఎగ్జిబిటర్లకు ఆతిథ్యం ఇవ్వనుందని తెలిపారు. కెనడా, చైనా, జర్మనీ, ఇటలీ, జపాన్, లాట్వియా, మలేషియా, రష్యా, తైవాన్, టర్కీ, స్వీడన్, యుఎస్ఎ తదితర 50 కి పైగా దేశాలు పాల్గొంటాయన్నారు.

చెక్క పని పరిశ్రమకు మార్గదర్శకంగా ఈ ప్రదర్శన ఉండనుందన్నారు. భారత ఉపఖండంలోని చెక్క పని పరిశ్రమకు అతి ముఖ్యమైన సమావేశ స్థలంగా ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని తెలిపారు. భారతీయ చెక్క పని సాంకేతిక మార్కెట్‌కు అవసరమైన సరికొత్త ఆవిష్కరణలకు వేదిక కానుందని పేర్కొన్నారు. మరియు పోకడలు ఉంటాయి.

# పలు వార్డులలో ప్రజాదర్బార్ కార్యక్రమం



విశాఖపట్నం : విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతీ మంగళవారం ఉదయం 8 గంటల నుండి 9.30 గంటల వరకు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయబడుతున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 15, 31, 44వార్డులకు సంబంధించిన ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆకాంక్షతో ఏదైనా అత్యవసర సమస్య ఎదురైతే తక్షణమే సమస్యల వద్దకు వెళ్లి సంబంధిత అధికారు లతో మాట్లాడి సమస్యలను క్లియర్ చేస్తున్నారు. మంగళవారం కార్య క్రమంలో ప్రధానంగా చాలా మందికి పెన్షన్లు తీసివేయటం పై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై సంబంధించిన అధికారులతో మాట్లాడి పునఃపరిశీనల చేయాలని కొత్త ఫార్మాట్ లో కోరడం జరిగింది. కొత్త రేషన్ కార్డు, పెన్షన్స్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంనకు 15వవార్డు ప్రెసిడెంట్ అల్లూరి సత్యనారాయణ రెడ్డి, 31వవార్డు ప్రెసిడెంట్ నున్న నాగేంద్ర, 28వవార్డు ప్రెసిడెంట్ బంటుపల్లి సూర్యనారాయణ, రమణారావు, కొల్లి రమేష్, రామానంద్, నాగేశ్వరరావు, జె.కృష్ణ, శివ ప్రసాద్, రమేష్, యెల్లపు శ్రీను, సారిపల్లి మహేష్, జాఫరుల్లాహ్, కీర్తి ప్రసాద్, చింతకాయల వాసు, రాంకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



విశాఖపట్నం : ఆదిత్య కళాశాలలో ప్రాంగణ నియామకాలు శనివారం నాడు ఆదిత్య కళాశాల, రామ్ నగర్‌లో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో దాదాపు 66 మంది ఆదిత్య కళాశాల విద్యార్థులు పాల్గొనగా, గోపాలపట్నం ఆదిత్య కళాశాల విద్యార్థులు 8 మంది (ఎస్. సౌందర్య, నిఖిల, శ్రీవల్లిక, మౌనిష, మనీషాసాహా, ఎ. ఐశ్వర్య, జి. కరిష, ఇ. పవన్ కళ్యాణ్) ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్స్ గా నియమితులయ్యారు. వారికి వార్షిక ఆదాయం 1.8 లక్షలు ఉంటుంది. ఎంపిక అయిన విద్యార్థులు రాబోవు మే నెలలో ఉద్యోగాలలో ప్రవేశిస్తారు. ఈ ఎంపికల్లో అధ్యాపకులు డి.వి.వి ఫణికుమార్, సింహాచలం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనపరచి, శిక్షణ ఇచ్చి విద్యార్థుల విజయానికి దోహదపడ్డారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కె.మురళీ మోహన్‌రావు నియమితులైన విద్యార్థులను అభినందిస్తూ... ఈ విజయం తాము హర్షించదగ్గ విషయమని, రాబోవు ప్రాంగణ ఎంపికల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందడం తమ ఆకాంక్ష అని తెలియజేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలో సుమారు 70 శాతం విదారులు ఉద్యోగాలను సాధించారని, ఉద్యోగాలు పొందలేని మిగతా విద్యార్థులకు ప్రత్యేక శిక్షణా తరగతులు నిర్వహించి, రానున్న ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు పొందేలా కృషిచేయగలమని తెలియజేశారు.

## హెరిటేజ్ పాడిరైతులకు దాణా గిన్నెలు పంపిణి



అచ్యుతాపురం: మండలంలో వెదురువాడ గ్రామంలో మంగళవారం .మారిడిమాంబ పండుగ సందర్భంగా పాడిరైతులు 36 మందికి హెరిటేజ్ డెయిరీ మేనేజర్ కూంద్రపు శేషు దాణా గిన్నెలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడిరైతులకు బోనస్, పాడిరైతుల పిల్లలకు ఉపకారవేతనాలతో పాటు సబ్సిడిపై దాణా కూడ డెయిరీ అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాడిరైతులు బైరాగిరాజు , నరసింహమూర్తి , వరలక్ష్మి తదితరులు ఉన్నారు.

# రెండేండ్లలో 100 కోట్ల టర్నోవర్

న్యూఢిల్లీ: తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థల్లో ఒకటైన హనీ గ్రూపు వ్యాపారాన్ని శరవేగంగా విస్తరిస్తున్నది. వచ్చే మూడు నెలల్లో పది నూతన ప్రాజెక్టులను ప్రకటించడంతోపాటు వచ్చే రెండేండ్లలో రూ.100 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు హనీ గ్రూపు సీఎండీ ఓబుల్ రెడ్డి తెలిపారు. ప్రస్తుతం సంస్థ టర్నోవర్ రూ.10 కోట్లుగా ఉన్నది. రియల్ ఎస్టేట్ రంగంలో అన్ని రకాల సేవలు అందించడానికి కన్సల్టింగ్ సేవలును సైతం అందిస్తున్న సంస్థ..ఈ విభాగంలో ప్రస్తుతం 500 మంది ఉద్యోగులు ఉండగా, వచ్చే రెండేండ్లలో ఈ సంఖ్యను 2 వేలకు పెంచుకోనున్నట్లు ప్రకటించారు. తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలో 16 శాఖలతో సేవలు కన్సల్టింగ్ సేవలు అందిస్తున్న సంస్థ..వచ్చే మూడు నెలల్లో మరో ఏడు శాఖలను ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఆస్తుల కొనుగోలుకు సంబంధించి అన్ని రకాల సేవలు ఒక్కచోట అందించాలనే ఉద్దేశంతో రెండేండ్ల క్రితం ఈ గ్రూపును ప్రారంభించినట్లు, ఇది వరకు 21 ప్రాజెక్టులకు సంబంధించిన గృహాలను విక్రయించినట్లు చెప్పారు.

# శాంతించిన పసిడి



న్యూఢిల్లీ: రికార్డు స్థాయిలో దూసుకుపోయిన అతి విలువైన లోహాల ధరలు క్రమంగా తగ్గుముఖం పడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో దేశీయంగా ధరలు భారీగా తగ్గాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన తులం ధర రూ.281 తగ్గి రూ.41,748కి తగ్గినట్లు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ వెల్లడించింది. శనివారం బంగారం ధర రూ.42,029 వద్ద ఉన్నది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి ధర ఏకంగా రూ.712 తగ్గి రూ.47,506 వద్ద నిలిచింది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 1,578 డాలర్లకు పడిపోగా, వెండి 17.78 డాలర్ల వద్ద ఉన్నది.

# 13వార్డులో 131, 133, 134 సచివాలయాలు సందర్శించిన కె.కె.రాజు



అక్కయ్యపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 13వార్డు రాజీవ్ నగర్ సచివాలయం నంబర్ 134 మరియు రెళ్ళి వీది సచివాలయం నంబర్ 131, 133 లలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేయాలని సచివాలయ మరియు వాలంటరీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో జోన్-2, శ్రీనివాసరావు, మస్తాన్ బీబీ,ప్రభుత్వ అధికారులు,భానాల శ్రీను,13వార్డు సారిపల్లి గోవింద్,34వార్డు పైడి రమణ,బి. గోవింద్,పిపద్మా,తదితరులు పాల్గొన్నారు

# ఆలిండియా క్రాఫ్ట్ బజార్‌లో సరసమైన ధరలకే చేనేత హస్తకళ వస్తువులు అమ్మకాలు -క్రాఫ్ట్ బజార్ యజమాని మహ్మద్ నసీం




గాజువాక: భారతదేశ సంస్కృతిని ప్రతిభింబించే హస్తకళ, చేనేత వస్త్రాలు, వస్తువులు సరసమైన ధరలకే అందిస్తున్నట్లు ఆలిండియా క్రాఫ్ట్‌బజార్‌యాజమాని మహ్మద్ నసీమ్ అన్నారు. మంగళవారం గాజువాక ఆర్‌టిసి డిపో సమీపం నక్కవానిపాలెం, సాయిబాబా ఆలయం సమీపం మైదానంలో ఆలిండియా క్రాఫ్ట్ బజార్‌ను ఏర్పాటు చేసారు. ఈ బజార్‌ను గాజువాక వైకాపానాయకులు తిప్పల దేవన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా దేవన్ మాట్లాడుతూ చేనేత, హస్తకళలకు సంబంధించిన వస్తువులను, వస్త్రాలను ఒకే చోట అమ్మకాలు కొనసాగించడం వలన కొనుగోలుదారునికి మంచి అవకాశంమన్నారు. చేనేత, హస్తకళ ఉత్పత్తి దారులను ప్రోత్సహించే ందుకు ఇటువంటి క్రాఫ్ట్ బజార్‌లు ఎంతో దోహదపడతాయని అన్నారు. క్రాఫ్ట్‌బజార్ యజమాని మహ్మద్ నసీమ్ మాట్లాడుతూ ఈ క్రాఫ్ట్ బజార్‌లోహస్తకళ, చేనేత వస్తువులను సరసమైన ధరలకే అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో ప్రసిద్ధిగాంచిన జ్యూలరీ, అగరబత్తులు, రాజస్థాన్ బెడ్‌షీట్స్, శారీస్, కాటన్ డ్రెస్ మెటీరియల్స్, బ్యాగులు, నైటీలు, స్టోన్ ఫోటోస్, పెయింటిగ్స్, వైట్ మెటల్ మెడిటేషన్ ఫోటోస్, ఏటికొప్పాక బొమ్మలు, వుడ్ కార్వింగ్, బ్లాక్ మెటల్, కార్పెట్స్, పటియాలా సూట్స్, డోర్ కర్టెన్స్ తదితర వస్తువులను అమ్మె స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వచ్చేనెల 1వతేదీ వరకు ఉదయం 10గం. నుంచి రాత్రి 9గం. వరకు తెరచి ఉంచబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాల్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



విజయవాడ క్యాంపు కార్యాలయంలో రహదారులు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ మరియు ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న రహదారులు భవనాల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్.

# జె.ఎన్.టి.యు విసికి లయన్స్ ప్రతిష్టాత్మక అవార్డు



కాకినాడ: సాంకేతిక విద్యారంగంలో అద్భుత ప్రగతి సాధించడంద్వారా నేటి యువతీయువకులకు అద్భుత అవకాశాలను అందించడంలో కృషిచేస్తున్న జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఉపకులపతి రామలింగరాజు చేస్తున్న విద్యాప్రగతిని కొనియాడుతూ లయన్ డిస్ట్రిక్ట్ ప్రకటించిన ఎక్సలెన్సీ అవార్డును లయన్స్ డిస్ట్రిక్ట్ ప్రథమ గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి మంగళవారం ఉదయం వి.సి. చాంబర్‌లో అందజేసారు. ఈ సందర్భంగా లింగమల్లు మాట్లాడుతూ జె.ఎన్.టి.యు.కె. ద్వారా అద్భుత సాంకేతిక ప్రగతిని సాధిస్తూ సమాజానికి ఉత్తమమైన నాణ్యత కలిగిన ఇంజనీర్లను అందించడంలో వి.సి. రామలింగరాజు చేస్తున్న కార్యక్రమాలను అభినందిస్తూ ఈ ప్రతిష్టాత్మక ఎక్సలెన్సీ అవార్డును అందించామని చెప్పారు.

సమాజంలో విద్య వైద్య ఇతర రంగాలలో అద్భుత మైన సేవలను సమాజానికి అందిస్తున్న వారిని గుర్తించి లయనిజంలో అవార్డులను అందించే సాంప్రదాయాన్ని తొలిసారిగా డిస్ట్రిక్ట్‌లో శ్రీకారం చుట్టడం జరిగిందని లింగమల్లు వివరించారు. 2018-19 లయన్స్ డిస్ట్రిక్ట్ ఇయర్‌లో సమాజంలో వివిధ వర్గాలో సాధించినవారిని గుర్తించి అవార్డులరూపంలో వారిని సత్కరించే కార్యక్రమంలో భాగంగా వర్శిటి అధికారులను మంగళవారం సత్కరించడం జరిగిందని లింగమల్లు వివరించారు. అవార్డును స్వీకరించిన వి.సి. రామలింగరాజు మాట్లాడుతూ అవార్డులు మరింత భాధ్యతను పెంపొందిస్తాయని చెప్పారు. సాంకేతిక వర్శిటీ పరిధిలోఉన్న అన్ని ఇంజనీరింగ్ కళాశాలలో ఉత్తమ విద్యాబోధనకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో వర్శిటీ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారని అందువల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. పరిశోధన రంగాన్ని మరింత విస్తృత పరిచేందుకు ప్రత్యేక విభాగం నిరంతరం పనిచేయడంద్వారా విద్యార్ధిని విద్యార్థులకు ప్రత్యేక సూచనలు సలహాలను అందిస్తు వారిలో నిబిడీకృతమైన విజ్ఞానానికి పదును పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని దానివల్ల కొత్తకొత్త ప్రాజెక్టులు ఆవిష్కరణకు దోహదపడుతోందన్నారు.

వర్శిటిలో క్రీడలతోపాటు సమాజానికి అవసరమైన పరిశోధనలుకూడా చేసేవిధంగా ప్రోత్సాహకాలను అందిస్తున్నామని చెప్పారు. జె.ఎన్.టి.యు.కి ఎంతో సాంకేతిక చరిత్ర ఉందని ఈ కళాశాలద్వారా ఎందరో ప్రముఖులు ఇంజనీర్లుగా దేశవిదేశాలలో అద్భుత నిర్మాణాలుకూడా చేసి చరిత్రలో ప్రత్యేక గుర్తింపును పొందారని వి.సి. గుర్తుచేసారు. వర్శిటి రెక్టార్ పద్మరాజు, వర్శిటీ డైరక్టర్ రవీంద్రలకు లయన్స్ డిస్ట్రిక్ట్ అవార్డుల తాలూకు జ్ఞాపికలను లింగమల్లు అందజేసారు. కార్యక్రమంలో లయన్స్ జమ్స్ క్లబ్ అధ్యక్షులు డా. సుబ్బారావు, మణిబాబు, నాగేశ్వరరావు, దేవత నరసింహమూర్తి, ఎ.ఎస్.ఎస్. మూర్తి, డా. రమాదేవిలు పాల్గొన్నారు.

# కేన్సర్ మహామ్మారిపై ప్రజలలో చైతన్యం తేవాలి

గాజువాక: సమాజంలో పట్టిపీడిస్తున్న కేన్సర్ మహామ్మారిపై ప్రజలను చేతస్యపర్చవలసిన అవసరమెంతైన ఉందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా గాజువాక ఆర్ ఎం పి వైద్యుల అసోషియేషన్ ఆధ్వర్యంలో బి సి రోడ్డు టియన్ ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి బారీ ర్యాలీ ని నిర్వహించారు.

మంగళవారం నిర్వహించిన ఈ ర్యాలీని తిప్పలనాగిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేన్సర్ పై ఉన్న అపోహలను తొలగించేందుకు వైద్యులు అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. మెరుగైన వైద్యంతో కేన్సర్ పూర్తిగా నయం అవుతుందని అన్నారు. తొలి దశలో గుర్తించి తగిన వైద్యం పొందాలని సూచించారు. పోగాకు,మద్యం తదితర హానికరమైనవి సేవించడం, వాడడం చేయకూడదని హెచ్చరించారు. మంచి ఆహారపు అలవాట్లతో ఆరోగ్యవంతమైన జీవితం గడపవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఏ.ప్రసాదరావు, సి.హెచ్.ప్రభాకర రావు, టి.రామారావు, ఏ.శ్రీనివాసరావు, డి.ఏ.రాజు, టిఎస్ నాయకుడు, నరసారావు, స్టూడెంట్స్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చోరీలకు పాల్పడుతున్న నిందుతుడు అరెస్టు



సింథియా/ములగాడ: మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో హెచ్‌పిసియల్ పార్కింగ్ ప్రదేశంలో చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు ధర్మాల శ్రీనును మల్కాపురం నేరవిభాగ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మంగళవారం మల్కాపురం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో క్రైం సి.ఐ. అవతారం ఇందుకు సంబందించిన వివరాలను వెళ్ళడించారు. వివరాల ప్రకారం..... న్యూపోర్టు పోలీస్ స్టేషన్ పరిధి వెంకన్న పాలెం ప్రాంతానికి చెందిన ధర్మాల శ్రీను అనే పాత నేరస్తుడు గత కొంత కాలంగా హెచ్‌పిసియల్ కర్మాగారంలో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్నాడు. పార్కింగ్ చేసిన వాహనాలు టార్గెట్ చేసుకొని ఎవరు లేని సమయంలో ద్విచక్ర వాహనాలను దొంగలించే వాడు. ఈ నేపథ్యంలో బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ధర్యాప్తు చేపట్టి, నిందుతుని అదుపులోనికి తీసుకొని అతని వద్ద 9 ద్విచక్రవాహానాలతోపాటు ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్యాయి చిన్ననాటి నుంచి నేర ప్రవృత్తి కలిగినట్లు విచారణలో తేలిందని అన్నారు. కేసునమోదు చేసిన కొద్ది రోజుల వ్యవధిలోనే నేరాలకు పాల్పడుతున్న కేటుగాడిని పట్టుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎసై సూరిబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్బీఐ పాలసీ కీలకం

ముంబై: బడ్జెట్ దెబ్బకు గతవారంలో కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు ప్రస్తుత వారంలోనూ ఒడిదుడుకులు తప్పవని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రిజర్వుబ్యాంక్ తన చివరి పరపతి సమీక్షను ఈవారంలో ప్రకటించనుండటం, దేశ స్థూల ఆర్థికాంశాలు, కార్పొరేట్ల ఆర్థిక ఫలితాలు మార్కెట్లను ప్రభావితం చేయనున్నట్లు దలాల్‌స్ట్రీట్ వర్గాలు భావిస్తున్నాయి. 2020-21 ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మార్కెట్ వర్గాలను భయకంపితులకు గురిచేసింది. దీంతో గత పదేండ్లలో ఇంతటి స్థాయిలో పతనమవడం ఇదే తొలిసారి. ఆరేండ్ల కనిష్ఠ స్థాయికి పడిపోయిన వృద్ధికి ఊతమివ్వడానికి ఎలాంటి చర్యలు ప్రకటించకపోవడం నిరాశకు గురిచేసిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. ఈక్విటీ పొదుపు పథకాలపై ఆదాయం పన్ను మినహాయింపులు ఎత్తివేయడం మదుపరుల్లో ఆందోళనలను పెంచిందన్నారు. గురువారం ఆర్బీఐ పరపతి సమీక్షను ప్రకటించనుండగా, తయారీ రంగ సూచీ గణాంకాలు, భారతీ ఎయిర్‌టెల్, లుపిన్, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రాలు మూడో త్రైమాసిక ఆర్థిక ఫలితాలను ప్రకటించనున్నాయి. గతవారంలో సెన్సెక్స్ 1,877.66 పాయింట్లు పతనం చెందింది. గతవారం బ్లూచిప్ సంస్థలకు నిరాశనే మిగిల్చింది. తొలి పది బ్లూచిప్ సంస్థల్లో ఏడు సంస్థలు ఏకంగా రూ.1.89 లక్షల కోట్ల మేర మార్కెట్ విలువను కోల్పోయాయి. వీటిలో ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ వాటా రూ.87,732.80 కోట్లు. గతవారంలో బీఎస్‌ఈ సెన్సెక్స్ 1,877.66 పాయింట్లు నష్టపోయి 40 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. పది లక్షల కోట్ల స్థాయికి దూసుకుపోయిన ఆర్‌ఐఎల్ మార్కెట్ విలువ గతవారంలోనే రూ.87,732.80 కోట్లు పడిపోయి రూ.8,76,906.57 కోట్లకు పరిమితమైంది.

# సిబిఐ అధికారుల అదుపులో ఇంటక్ నేత మంత్రి సత్యానారాయణమూర్తి ?



గాజువాక: ఉక్కుకర్మాగారంలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి ఒక నిరుద్యోగి నుంచి రెండు లక్షల డిమాండ్ చేయడంతో సోమవారం రాత్రి బాదితుడి నుంచి పదివేలు లంచం తీసుకుంటుండగా సిబిఐ, ఏసీబీ అధికారులకు ఉక్కు ఉద్యోగి, ఇంటక్ నేత మంత్రి సత్యన్నారాయణ మూర్తి అడ్డంగా బుక్ అయ్యాడు. అదుపులోనికి తీసుకున్న సిబిఐ అధికారులు విచారణ నిమిత్తం విజయవాడ తరలించి, అనంతరం అరెస్టు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ఉక్కుకర్మాగారంలో క్యూ.ఏ.టి.డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ పోర్‌మేన్‌గా మంత్రి సత్యన్నారాయణ మూర్తి పనిచేస్తు, యూనియన్ నాయకుడుగా చాలామణి అవుతున్నాడు.

అయితే గత కొంతకాలంగా పలువురు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని వలవేసి లక్షలలో బాధితులనుంచి గుంజడంతో బాధితులు సిబిఐ, ఏసీబీని ఆశ్రయించారు. దీంతో అవినీతి అధికారులు రంగంలోకి దిగి వల పన్ని మూర్తిని అదుపులోనికి తీసుకున్నారు. తను ఉంటున్న ఇంట్లో, ఇంటక్ కార్యాలయంలో ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాలో బారీ ఎత్తున సర్టిఫికేట్లు, ఆదార్‌కార్డ్‌లతో కూడిన ఫైల్స్ బాధితుల వివరాలు తదితర సమాచారం లభ్యం అయినట్లు తెలిసింది.

దీనిపై పూర్తి వివరాలు అధికారులు వెల్లడించవలసి ఉంది. అయితే ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇంటక్ నేత మంత్రి రాజశేఖర్‌కు స్వయానా తమ్ముడు కావడంతో ఈ విషయాన్ని గోప్యంగా ఉంచేందుకు ప్రయత్నాలు జరిగినా... మంగళవారం ఈ విషయం గుప్పుమనడంతో ఉక్కుకర్మాగారంలో హాట్ టాపిక్‌గా నిలిచింది.

# కేరళ టూరిజంపై 'కరోనా' ఎఫెక్ట్..!

తిరువనంతపురం: 2018లో కేరళలో నిఫా వైరస్ ధాటికి 17 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. మరోవైపు కేరళలో సంభవించిన భారీ వరదలు ఆ రాష్ట్ర ఆర్థికస్థితిగతులను అతలాకుతలం చేశాయి. అయితే తాజాగా చైనాలో విజ ృంభిస్తోన్న కరోనావైరస్ ఎఫెక్ట్ ఇపుడు కేరళను తాకింది. కేరళకు చెందిన ముగ్గురు విద్యార్థుల్లో కరోనావైరస్ సోకినట్లు వైద్యులు గుర్తించారు. కరోనా పాజిటివ్ అని తేలిన ముగ్గురు విద్యార్థులకు ఇప్పటికే ప్రత్యేక ఐసోలేషన్ వార్డులో ఉంచి చికిత్సనందిస్తున్నారు.


కేరళలో నమోదైన 3 కరోనా కేసుల ప్రభావం ఆ రాష్ట్ర టూరిజంపై పడుతున్నది. నిఫా వైరస్ తర్వాత 'కరోనా' ప్రభావంతో ఈ సారి కేరళ పర్యాటకంపై అధికంగా ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయి. ఫిబ్రవరి-మార్చి సీజన్‌కు సంబంధించి కేరళలో హెూటల్స్ బుక్ చేసుకున్న యాత్రికులు వాటిని రద్దు చేసుకున్నారు. అంతేకాదు కేరళకు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే విద్యార్థుల స్టడీ టూర్లను రద్దు చేశాం. విద్యార్థుల తల్లిదండ్రులు, కాలేజీలు, విద్యాసంస్థల యాజమాన్యాలకు ఇప్పటికే సూచనలు జారీచేశామని కేరళ పర్యాటక శాఖ అధికారి ఒకరు చెప్పారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో కోచి పోర్టులో బుకింగ్స్ చేసుకున్న చైనా యాత్రికులను తిరిగి వెనక్కి పంపించినట్లు ఓ రిసార్టు యజమాని వెల్లడించారు.



# ఫిబ్రవరి 14 నాటికి తుది జాబితా విడుదల చేయాలి

## ఉప ఎన్నికల కమీషనర్ చంద్రభూషన్ కుమార్






విశాఖపట్నం : ఫిబ్రవరి 14 నాటికి తుది జాబితా విడుదల చేయాలని ఉప ఎన్నికల కమీషనర్, ఎన్నికల కమీషనర్ ఆఫ్ ఇండియా, న్యూఢిల్లీ చంద్రభూషన్ కుమార్ వెల్లడించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎన్నికల జాబితాకు సంబంధించి ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తొలగింపులు చేసినపుడు ఇ.ఆర్.ఓ.లు జాగ్రత్తగా, తొలగించాలని, తొలగింపులు చేసినపుడు రాజకీయ పార్టీలను పిలవాలన్నారు. జాబితాను పరిశీలనలను త్వరితగతిన చేపట్టాలని, తప్పులు లేని జాబితాను విడుదల చేయాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ మాట్లాడుతూ జిల్లాలో గల జనాభా, పార్లమెంటు నియోజక వర్గాలు, శాసన సభ నియోజక వర్గాల గూర్చి వివరించారు. పోలింగ్ స్టేషన్లు, అక్కడ ఉన్న వసతులు గూర్చి ఆయనకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, పాడేరు సబ్ కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం శ్రీదేవి, ఆర్డీఓలు పెంచల కిషోర్, సీతారామారావు, ఉప కలెక్టర్లు ఎస్.డి. అనిత, శైలజ, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సింహాద్రిఎన్టీపిసిలో విలేఖరుల సమావేశం

- గత సంవత్సర పరిశ్రమ నిర్వహణ, విజయాలు, భవిష్యత్ అవకాశాలు వెల్లడి
- ముఖ్య అతిథిగా సిజిఎం సుదర్శన్ బాబు హాజరు




పరవాడ: సింహాద్రి నేషనల్ థర్మల్ పవర్ కార్పోరేషన్ (ఎన్టీపిసి)కి సంబంధించి గత సంవత్సర పరిశ్రమ నిర్వహణ, దాని విజయాలు ,భవిష్యత్ అవకాశాలు మరియు కంపెనీ నవీకరణ గురించి వివరించారు. మంగళవారము సాముద్రిక హల్‌లో ఏర్పాటు చేయబడిన విలేఖర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా సిజిఎమ్ (చీఫ్ జనరల్ మేనజర్ )వి.సుదర్శన్ బాబు హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అయన మాట్లడుతూ సింహాద్రి ఎన్టీపిసిలో నాలుగు యూనిట్లు నుండి రెండు వేల మెగావాట్లు సామార్ద్యం కలిగి ఉందనీ తెలిపారు. ఉద్గారాల తగ్గింపుకోసం ఫ్లూ గ్యాస్ డిసల్ఫ్యూరేజేషన్ యొక్కస్దాపన, పరిశ్రమలో 84శాతము లైట్లును ఎల్ఇడితో భర్తిచేయడము, మునపటి సంవత్సారాల్లో వందశాతం బూడిద వినియోగం యొక్క ఘనతను గుర్తించారు. సమగ్ర వ్యర్ద పదర్దాల నిర్వహణ ప్రచారము మరియు ప్లాస్టిక్‌పై దుప్పటి నిషేదించామనీ తెలిపారు. పరిసరాల్లో 40,000కు పైగాపెద్దఎత్తున చెట్లుపెంపకం కోనసాగితుందనీ తెలిపారు. ఎన్టీపిసి సింహాద్రిల్లో రాబోయే 25 మెగావాట్లు తెలియాడే సౌరవిద్యుత్ రంగంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందనీ తెలిపారు. దీనికి సంబందించి (బిహెచ్ ఇ ఎల్ )కు కాంట్రాక్ట్ ఇవ్వబడిందనీ తెలిపారు. 15 నెలలు కాలపరిమితి విదించిందనీ అన్నారు. సియస్ అర్ కార్యక్రమాల్లో బాగంగా చుట్టూపక్కల గ్రామాలు వారికి పలు అభివృద్ధి కార్యక్రమాలుకు ఎన్టీపిసి బాటలు వేసిందనీ తెలిపారు. 27 గ్రామాలుకు మొబైల్ హెల్త్ యూనిట్, రాబోయే బాల సాదికారత మిషన్, మండల ప్రాదమిక పాఠశాల్లో మోళిక సదుపాయాలు అభివృద్ధి , పందివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడచీపురుపల్లి, ముత్యాలమ్మపాలెంలో అంతస్తుల నిర్మాణం చేపట్టిందనీ తెలిపారు. వివిద గ్రామాల్లోఅర్వో ప్లాంట్ల్ ను ఏర్పాటుచేసామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సినియర్ అదికారులు జిఎం అపరేషన్ యస్ కృష్ణ,జిఎం (నిర్వహణ) శివం శ్రీవాసతవ్ ,జిఎం (టెక్నికల్ సర్వీసెస్ ) ఎస్పి విర్క్ , ఎజిఎం (ఇఎంజి) యస్ యస్ రావు, ఎజిఎం (ఇందన నిర్వహణ)ఎమ్ ఎన్వీయస్ బాస్కర్ ,ఎజిఎం (హెచ్ అర్ ) ప్రేమచంద్ మరియు పిఅర్వో మల్లయ్య తథితర్లు పాల్గోన్నారు.

# క్రూడాయిల్ లీక్ ను అరికట్టిన ముంబై బృందం

## భారీగా కొబ్బరి, వరి పంటలు నష్టం



కాట్రేనికోన : తూర్పుగోదావరి జిల్లా కాట్రేనికోన మండలం ఉప్పూడి గ్రామంలో ఆదివారం సాయంత్రం లీక్ అయిన క్రూడాయిల్ ను మంగళవారం ముంబై క్రైసిస్ మేనేజ్ మెంట్ టీం సహకారంతో రాజమండ్రి ఓ.ఎన్.జీ.సి కి చెందిన బృందం గ్యాస్ లీకేజీ ను అరికట్టారు. దీంతో గ్రామప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. లీకేజీ అయిన క్రూడాయిల్ ను అరికట్టేంతవరకూ గ్రామప్రజలు భయాందోళనలో ఉన్నారు. ఎట్టకేలకు గ్రామప్రజలు ఉప్పూడి గ్రామానికి చేరుకున్నారు. మంగళవారం కాట్రేనికోన మండలం ఉప్పూడి గ్రామం లో ఓఎన్‌జిసి వద్ద గ్యాస్ లీకేజీ ప్రాంతాన్ని వ్యవసాయ సంయుక్త సంచాలకులు కే ఎస్ వి ప్రసాద్ చుట్టుపక్కల ప్రాంతాల్ని పరిశీలించి వరి చేలు పిలకలు పెట్టే దశలో ఉందని ,ప్రాథమికంగా దాదాపు 225 ఎకరాలలో పంట నష్టం అంచనా వేసినట్లు తెలియజేసి ఉన్నారు అలాగే కొబ్బరి తోటలు 120 ఎకరాలు నష్టం ఉంటుందని అంచనా వేశారు.ఈ కార్యక్రమంలో ముమ్మి డివరం వ్యవసాయ సహాయ సంచాలకులు కె .బాబు రావు మరియు మండల వ్యవసాయ అధికారి కె. వెంకటేశ్వర్లు మరియు ఉద్యానశాఖ అధికారులు పాల్గొనడం జరిగింది. ఉప్పూడి గ్రామంలో లీక్ ను అరికట్టిన ముంబై బృందం కు గ్రామప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అండర్-19 ప్రపంచకప్ ఫైనల్‌లోకి భారత్

## పాక్‌ను చిత్తు చేసిన భారత్

## శతకంతో కదంతొక్కిన యశస్వి జైశ్వాల్




పోచెఫ్‌స్ట్రూమ్: అండర్-19 ప్రపంచకప్ సెమీఫైనల్‌లో భారత జట్టు అద్భుతంగా రాణించింది. బౌలింగ్, బ్యాటింగ్ రంగాల్లో తిరుగులేని ప్రదర్శన చేసి ఫైనల్‌లోకి దర్జాగా దూసుకెళ్లింది. పాక్ నిర్దేశించిన 173 పరుగుల విజయ లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, దివ్యాంశ్ సక్సేనాలు చెలరేగిపోయారు. జైస్వాల్ సెంచరీతో కదం తొక్కగా, అతడికి చక్కని తోడ్పాటు అందించిన సక్సేనా అర్ధ సెంచరీతో అదరగొట్టాడు. జైస్వాల్-సక్సేనా జోడీని విడగొట్టేందుకు పాక్ బౌలర్లు చెమటోడ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఒక్క వికెట్ కూడా కోల్పోకుండానే, ఇంకా బోల్డన్ని ఓవర్లు మిగిలి ఉండగానే అద్భుత విజయాన్ని అందుకుంది.

విజయం దిశగా దూసుకెళ్తోంది. పాకిస్థాన్ నిర్దేశించిన 173 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ ఆడుతూపాడుతూ ముందుకు సాగుతోంది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, దివ్యాంశ్ సక్సేనాలు ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తగా ఆడుతూ స్కోరు బోర్డును ముందుకు కదిలిస్తున్నారు. ఈ క్రమంలో యశస్వి అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దివ్యాంశ్ అర్ధ సెంచరీ వైపు దూసుకెళ్తున్నాడు. ప్రస్తుతం 23 ఓవర్లు పూర్తయ్యేసరికి భారత జట్టు వికెట్ నష్టపోకుండా 104 పరుగులు చేసింది. యశస్వి 56, సక్సేనా 41 పరుగులతో క్రీజులో ఉన్నారు. భారత జట్టు విజయానికి ఇంకా 69 పరుగులు అవసరం కాగా, చేతిలో కావాల్సినన్ని వికెట్లు, ఓవర్లు ఉన్నాయి. కాబట్టి భారత జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లడం నల్లేరు మీద నడకేనని చెప్పొచ్చు. యశస్వి జైస్వాల్ 113 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్సర్లతో అజేయ సెంచరీ (105) పరుగులు చేయగా, దివ్యాంశ్ 99 బంతుల్లో 6 ఫోర్లతో 59 పరుగులు చేశాడు. 99 పరుగుల వద్ద మిడ్ వికెట్ మీదుగా లాంగన్‌లోకి సిక్స్ కొట్టి ఇన్నింగ్స్‌ను ముగించిన జైశ్వాల్ భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

అంతకుముందు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 43.1 ఓవర్‌లో 172 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లు కార్తీక్ త్యాగి, సుశాంత్ మిశ్రా, రవి బిష్ణోయ్‌లు పాక్ బ్యాట్స్‌మెన్‌ను వణికించారు. నిప్పులు చెరిగే బంతులతో భయపెట్టారు. ముఖ్యమంగా సుశాంత్ మిశ్రా 8.1 ఓవర్లు వేసి 28 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీశాడు.

వీరి దెబ్బకు పాక్ మరో 41 బంతులు మిగిలి ఉండగానే 172 పరుగులకు ఆలౌట్ అయింది.

పాక్ ఆటగాళ్లలో 8 మంది సింగిల్ డిజిట్ కూడా దాటలేకపోయారు. ఓపెనర్ హైదర్ అలీ (56), కెప్టెన్ రోహైల్ నజీర్ (62) అర్ధ సెంచరీలు చేయడంతో పాక్ ఆమాత్రం స్కోరైనా చేయగలిగింది. మహ్మద్ హారీస్ 21 పరుగులు చేశాడు. భారత్ బౌలర్లలో కార్తీక్ త్యాగి, రవి బిష్ణోయ్‌లు చెరో రెండు వికెట్లు తీసుకోగా, సుశాంత్ మిశ్రా 3 వికెట్లు తీశాడు. అథర్వ అంకోలేకర్, యశస్వి జైశ్వాల్ చెరో వికెట్ తీశారు. ఈ నెల 9న ఇదే మైదానంలో ఫైనల్ జరగనుంది.

# చిరంజీవి, నాగార్జునలతో మంత్రి తలసాని శ్రీనివాస్ భేటీ




టాలీవుడ్ అగ్ర కథానాయకులు చిరంజీవి, అక్కినేని నాగార్జునలతో తెలంగాణ సినిమాటోగ్రఫీ మినిస్టర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో సినీ పరిశ్రమ అభివృద్ధి, సినీ కళాకారులకు అందాల్సిన సంక్షేమ పథకాలపై చర్చలు జరిపారు. దీంతో పాటు చిన్న సినిమాలకు ఎదుర్కొంటున్న థియేటర్ సమస్యలను గురించి ఆయన ప్రస్తావించడం విశేషం.

# రూ.2527 కోట్ల మేర జీఎస్టీ ఎగవేత

న్యూఢిల్లీ: 2017 జూలైలో జీఎస్టీ చట్టం అమలులోకి వచ్చినప్పటి నుంచి డిసెంబర్ 2019 వరకు వ్యాపారుల నుంచి వినియోగదారులకు జరిగిన సరఫరాల్లో 2527 కోట్ల రూపాయల మేర పన్ను ఎగవేత జరిగినట్లు గుర్తించినట్లు ఆర్థిక శాఖ సహాయ మంత్రి అనురాగ్ థాకూర్ చెప్పారు. రాజ్యసభలో మంగళవారం వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు. బిజినెస్ టు కన్స్యూమర్ (వ్యాపారి నుంచి వినియోగదారుడు) మధ్య జరిగిన సరఫరాల్లో పన్ను ఎగవేత కేసుల వివరాలను ఆయన వెల్లడించారు. 2017-18 మధ్య 46, 2018-19 మధ్య 514, 2019-20 మధ్య 317 పన్ను ఎగవేత కేసులు గుర్తించినట్లు మంత్రి తెలిపారు. బీ2సీ లావాదేవీల్లో జీఎస్టీ ఎగవేతను నివారించేందుకు ఈ-వే బిల్లుల తనిఖీస ఈ-ఇన్వాయిసెస్ వినియోగం, డిజిటల్ చెల్లింపులు, డేటా అనలిటిక్స్ వంటి చర్యలను చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.

# విద్యార్థులకు సమర్ధ సేవలు అందించాలి

- పరీక్షల విభాగం పనితీరు మెరుగుపడాలి
- వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్: విద్యార్థులకు సమర్ధ సేవలు అందించే దిశగా పరీక్షల విభాగం పనిచేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా పరీక్షల విభాగాన్ని సందర్శించారు. అనంతరం అధికారులతో పరీక్షల నిర్వహణ, మూల్యాంకరం, ఫలితాల విడుదల, రీ వేల్యుయేషన్ తదితర అంశాలపై చర్చించారు. పరీక్షల విభాగం పనితీరు మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు.

నిత్యం వందలాది మంది పరీక్షల విభాగానికి వివిధ సేవలు కోరుతూ రావడం జరుగుతోందన్నారు. వీరికి అవసరమైన సేవలు సత్వరం అందించే దిశగా క్రిందస్థాయి సిబ్బందిని సంసిద్ధులను చేయాల్సి ఉందన్నారు. విద్యార్థులకు చిరునవ్వుతో సేవలు అందించడం ఉద్యోగుల ధర్మమన్నారు. విద్యార్థులు కోరిన సమాచారాన్ని వారికి అందించి వారికి ఎల్లవేళలా సహాయకారిగా నిలవాలన్నారు.

ఫలితాలు విడుదలలో జాప్యాన్ని ఇప్పటికే నివారించడం జరిగిందని, భవిష్యత్తులో మరింత వేగంగా ఫలితాలను విడుదల చేయడం జరుగుతుందన్నారు. సాంకేతికతను లాభదాయకంగా చేసుకుంటూ ఫలితాల విడుదలలో జాప్యాన్ని నియంత్రించడం జరుగుతుందన్నారు. అదే విధంగా రీ వేల్యుయేషన్ చేసుకునే విద్యార్థుల ఫలితాలు సైతం నిర్ణీత సమయంలో విడుదల చేసే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు ఉపయుక్తంగా పరీక్షల విభాగంలో చేపట్టవలసిన చర్యలపై అధికారులకు దిశానిర్ధేశం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, యూజీ పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తి, పీజీ పరీక్షల సిఈ ఆదిలక్ష్మి, ఏఆర్ ఎం.సుజాత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ ఆధునికీకరణ నిరంతర ప్రక్రియ

## ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవనే

న్యూఢిల్లీ: బడ్జెట్ కేటాయింపులతో నిమిత్తం లేకుండా రక్షణ బలగాల ఆధునీకరణ అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగుతూనే ఉంటుందని ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ ముకుంద్ నరవనే అన్నారు. ఇటీవల కేంద్ర బడ్జెట్-2020లో రక్షణశాఖ బడ్జెట్‌ను రూ.3.18 లక్షల కోట్ల నుంచి రూ.3.37 లక్షల కోట్లకు (6 శాతం) పెంచుతూ కేటాయింపులు జరిపిన నేపథ్యంలో నరవనే తాజా వ్యాఖ్యలు చేశారు. 'బడ్జెట్ కేటాయింపులతో నిమిత్తం లేకుండా ఆర్మీ ఆధునికీకరణను నిరంతరం చేపడుతూనే ఉంటాం. గత ఏడాది 4 నుంచి 5 రకాల ఆయుధ సిస్టమ్‌లు, ప్లాట్‌ఫాంలను ప్రవేశపెట్టాం' అని నరవనే తెలిపారు. రక్షణరంగ బడ్జెట్ కేటాయింపులపై అడిగినప్పుడు, బడ్జెట్ కేటాయింపులను పూర్తిగా ఏవిధంగా ఉపయోగించుకోవాలనే దానిపై అధ్యయనం చేస్తున్నామని చెప్పారు.

అత్యున్నత పర్వత ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న జవాన్ల పరిస్థితి ఒకింత మెరుగుపరచాలని ఇటీవల 'కాగ్' పార్లమెంటుకు సమర్పించిన నివేదికపై మాట్లాడుతూ, అది 2015-16కు చెందిన నివేదిక అని అన్నారు.

# సాంకేతిక పద్దతిలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపర్చండి



విశాఖ సిటీ: జివియంసి పరిధిలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపర్చటకుగాను సాంకేతిక పద్దతులు వినియోగించాలని జివిఎంసి పారిశుద్ధ్య విభాగపు అధికారులను, శానిటరీ ఇన్‌స్పెక్టర్లను జివిఎంసి కమిషనర్ డా.జి.సృజన ఆదేశించారు. జివిఎంసి కార్యాలయంలోని సమావేశపు మందిరంలో పారిశుధ్య విభాగపు అధికారులు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ (మెకానికల్ విభాగం) అధికారులతో సమావేశం నిర్వహించారు. అన్ని జోన్ల యందు పారిశుధ్య విభాగాలలో క్షేత్రస్థాయిలో పనిచేయుచున్న సిబ్బందికి (ముఖ ఛాయ గుర్తింపు) ద్వారా హాజరును తీసుకొని ఫిబ్రవరి నెల నుండి వేతనములు ఈ హాజరు ద్వారానే చెల్లించాలని ఆదేశించారు.

ఆన్‌లైన్ వేస్ట్ మేనేజిమెంట్ సిస్టమ్ ద్వారా నగర పరిధిలో గల అన్ని గృహముల నుండి చెత్తను స్వీకరించాలని, దీనివలన ఏ గృహము కూడా వదలివేయకుండా సిబ్బంది చెత్త సేకరణ చేయుటకు వీలుంటుందని వివరించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్-2020 సర్వే పూర్తయినప్పటికీ ఎటువంటి అలసత్వము వహించకుండా వచ్చే సంవత్సరంలో కూడా మంచి ర్యాంకు సాధనకు ఇప్పటినుండి కృషి చేసి, స్వచ్ఛ పద్ధతులైన 100 శాతం గృహముల నుండి తడి-పొడి చెత్తను స్వీకరించడం, పూర్తిగా ప్లాస్టిక్ వినియోగ నిషేదన అమలుపర్చడం, హోమ్ కంపోస్టు నిర్వహించడం, ఒడిఎఫ్ పద్ధతులను అవలంభించడం మొదలగు వాటిని నిరంతర ప్రక్రియలుగా కొనసాగించడం అందరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు అలవర్చుకోవాలని సూచించారు. జివిఎంసి పరిధిలో పారిశుధ్య నిర్వహణకు వినియోగిస్తున్న వాహనములు విషయమై, ఇంజనీరింగు శాఖ మెకానికల్ విభాగపు పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజును అడిగి తెలుసుకున్నారు. జోనల్ స్థాయిలో ఎటువంటి వాహనములు ఆగిపోయి పారిశుధ్య పనులకు ఆటంకము కలుగకుండా చూడాలని, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జివియంసి అదనపు కమిషనర్ డా.వి.సన్యాసిరావు, మెకానికల్ విభాగం పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్లు, శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సాంకేతిక ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com